

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

దసరా శుభాకాంక్షలు



శనివారం | 12-10-2024 | పేజీలు: 12 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 176 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ.9.15-10.47; దుర్ముహూర్తం: ఉ.6.11-7.44; అమృతఘడియలు: రా.6.28-8.00; రాహుకాలం: ఉ.9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51 | కరీంనగర్

Karimnagar | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru


18న విడుదల
విజయదశమి శుభాకాంక్షలతో
A PRAVEEN JETTI Film
కల్లు కాంపౌండ్
1995
STORY, SCREENPLAY, DIRECTION
PRAVEEN JETTI
PRODUCERS
Smt HARIKA JETTI, BURRA MALLESH GOUD (BOTTU), Smt PITLA VIJAYA LAKSHMI
DOP ARE SANDEEP MUSIC SAI SRINIVAS EDITING PANDU
DANCE KARIA NANDA, MAHESH FIGHTS VIOLENT VELU
SUCHIN CINEMAS LLP


A FILM BY
KALYAN CHAKRAVARTHY
దసరా శుభాకాంక్షలు
FROM TEAM REWIND
IN THEATERS
OCTOBER
18
రివైండ్
SCREENPLAY, DIALOGUES, PRODUCER & DIRECTOR KALYAN CHAKRAVARTHY
MUSIC ASHIRVAD DOP SHIVARAM CHARAN ACTION DIRECTOR NATRAJ CHOREOGRAPHY RAJ KRISHNA STORY BHARAT CHOUDARY
LYRICS RAVI VARMA AKULA EDITOR THUSHARA PALA SFX ETHIRAJ FINAL MIX RAMA NAIDU STUDIOS DI RAJU REDDY PRO MADHU


DARK
HISTORY LEADS TO
DEADLY
MYSTERY
OCT 18TH RELEASING IN THEATERS
దసరా
శుభాకాంక్షలు
వీక్షణం
THE OBSERVER IS OBSERVED


SUBISHI ENTERTAINMENTS
ASIAN SURESH
దసరా
శుభాకాంక్షలు
లగ్గం
THE CRAZIEST WEDDING EVER
WRITTEN & DIRECTED BY
RAMESH CHEPPALA
PRODUCED BY
VENUGOPAL REDDY
WORLDWIDE RELEASE
OCTOBER
25
IN THEATERS
MN BAL REDDY
MANISHARMA
CHARAN ARJUN
BONTHALA NAGESWARA REDDY
KRISHNA ARTS
G. KRISHNNA
SRIDHAR
AJAY SIVA SANKAR
VIVAREDDY POSTERS
ADITYA MUSIC


SMT. CHINTA VARALAXMI PRESENTS
KA PRODUCTIONS
దసరా
శుభాకాంక్షలు
SCAN THE QR CODE
TO WATCH TEASER
KIRAN ABBAVARAM
క


SVM
SRI VEDAKSHARA MOVIES
విజయ దశమి శుభాకాంక్షలు
RANGAPURAM RAGHAVENDRA
MURALI KRISHNA CHINTALAPATI
PRESENTS
COMING SOON
శ్రీ శ్రీ శ్రీ
రాజావారు
WRITTEN & DIRECTED BY VEGESNA SATISH
PRODUCED BY CHINTHAPALLI RAMARAO (BE)


దసరా
శుభాకాంక్షలు
హంతకుడు
THE DESTROYER
RAJ THALLURI
DR. LAKSHMANA RAO DOKALA, DR. PRAVEEN REDDY


GUNA
HANDMADE FILMS
SMT. RAGINI GUNA PRESENTS
EARLY 2025
యుఫోరియా
euphoria
A GUNASEKHAR FILM
SCAN FOR
GLIMPSE
దసరా
శుభాకాంక్షలు
PRODUCED BY NEELIMA GUNA
KAALA BHAIRAVA PRAVEEN K POTHAN

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
శనివారం | 12-10-2024 | పేజీలు: 12 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 176 | కరీంనగర్



నేడు విజయ దశమి

● శమీ పూజలకు ఏర్పాట్లు



కరీంనగర్ కల్చరల్ అక్టోబరు 10: ఆశ్వీయుజ, శుక్లపక్ష పాడ్యమి మొదలు నవమి వరకు తొమ్మిది రోజులు దేవీనవరాత్రులుగా జరుపుకుంటాం. ఆ తర్వాత రోజును దసరా పండుగగా పిలుస్తారు. దశమి నాడు ప్రారంభించే పనులు విజయవంతమవుతాయని నమ్మకం. విజయ ముహూర్తం కావడంతో ఈ రోజుకి విజయదశమి పేరు ఏర్పడింది. దశమి నాడు దేవీనవరాత్రుల్లో ప్రతిష్ఠించిన కలశానికి ఉద్వాసన, ఆయుధపూజ, శమీదర్శనం చేయడం ఆచారం. విజయ దశమిరోజు అజ్ఞాతవాసం ముగించుకున్న అర్జునుడు జమ్మి చెట్టుపై దాచిన తన గాండీవం తదితర ఆయుధాలను ఉత్తరుడి ద్వారా తీసుకున్నట్లు భారతం చెబుతోంది. రాముడు రావణుడిపై యుద్ధం చేసినప్పుడు దేవిలోని నవాంశలను తొమ్మిది రోజుల పాటు పూజించి పదవనాడు రావణుడిని సంహరించాడని రామాయణంలో ఉంది. విజయదశమి నాడు శమీ దర్శనం, పూజ చేస్తారు. మహిషాసురుడు అనే రాక్షసుడు లోకకంటకుడుగా మారి ముల్లోకాలలో స్వైర విహారం చేశాడు. తట్టుకోలేని దేవతలు మహిషాసురుడిని సంహరించాలని జగన్మాతను కోరగా మాత తొమ్మిది రోజుల పాటు మహిషాసురుడితో యుద్ధం చేసి పదో రోజున రాక్షసుడిని సంహరించింది. రాక్షసపీడ విరగడైనందుకు గుర్తుగా దసరాగా జరుపుకుంటారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా శనివారం ఉత్సవాలు జరుపుకోనున్నారు. శమీ పూజలకు ఆలయాలు మండపాల వద్ద పూజలు చేస్తున్నారు.

● గిద్దె పెరుమాళ్ల ఆలయంలో ఏర్పాట్లు

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 11: దసరా జాతరకు రాంపూర్ గిద్దెపెరుమాళ్ళ ఆలయంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు ఆలయ ఈవో ఎండపెల్లి మారుతి వివరాలను వెల్లడించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించామని, శనివారం ఉదయం 6 గంటల నుంచి జరిగే వాహన పూజల కోసం ఆలయ ఆవరణను చదును చేసి శుభ్రం చేశామని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు గణపతి పూజ, 12.30 గంటలకు శమీపూజ జరుగుతుందని పేర్కొన్నారు. శమీ పూజకు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులను ఆహ్వానించామని తెలిపారు. రాత్రి 8 గంటలకు మహిషాసుర సంహార లీల కన్నుల పండువలా జరుపుతున్నామని తెలిపారు. స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత ప్రసాద పంపిణీ ఉంటుందని, భక్తులకు సులభ, శీఘ్ర దర్శనం కోసం బారికేడ్లు ఏర్పాటు, త్రాగునీటి వసతి ఏర్పాటు చేశామని అన్నారు. ఉమ్మడి జిల్లా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.


శమీపూజ కోసం ఏర్పాటు చేసిన వేదిక


విద్యుత్ దీపాలతో అలంకరించిన గిద్దెపెరుమాళ్ల ఆలయం

నేడు, రేపు దుర్గామాత విగ్రహాల నిమజ్జనం

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 11: ఈ యేడు శనివారం దసరా అవుతుండగా ఉద్వాసన పూజల అనంతరం సాయంత్రమే దుర్గామాతలను నిమజ్జనానికి తరలించాలనుకునేవారు శనివారం నిమజ్జనం చేయనున్నారు. శనివారం దసరా అవుతుండటంతో పండుగ వేడుకల్లో నిమగ్నమవడంతో మరి కొన్ని చోట్ల ఆదివా రం నిమజ్జనం జరుపుకోవాలని మంటప నిర్వాహకులు భావిస్తున్నట్లు తెలిసింది. స్థానిక పండితులు కూడా శని లేదా ఆదివారాల్లో నిర్వాహకుల ఇష్టానుసారం నిమజ్జనం జరుపుకోవచ్చని పేర్కొన్నారు. కాగా ఆదివారమే ఎక్కువ సంఖ్యలో దుర్గామాతల నిమజ్జనం జరుగనున్నట్లు సమాచారం.

మాతృ భూమి సేవకు అవతరించిన సంస్థ ఆర్ఎస్ఎస్



విజయ దశమి పథసంచాలన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్రసంఘటనకార్యదర్శి లింగం సుధాకర్

భగత్‌నగర్ అక్టోబరు 11: విద్యాభారతి దక్షిణమధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ అన్నారు. నగరంలో విజయదశమి పథ సంచాలన్ ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభూమి సేవ కోసం ఉద్భవించిన సంస్థ ఆర్ఎస్ఎస్ అన్నారు. గ్లోబల్‌స్కోప్ ఉన్న ఏకైక జాతీయ వాద సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అన్నారు. డాక్టర్ జీ విజయదశమి రోజు ఆర్ఎస్ఎస్‌ను నాగపూర్‌లో స్థాపించారన్నారు. పది మంది పిల్లలతో ప్రారంభమైన శాఖ దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా శాఖోపశాఖలుగా విస్తరించిందన్నారు. కార్యక్రమంలో సంక్షేమ ట్రస్టు ట్రస్టీ బల్మూరి కరుణాకర్‌రావు, ఆర్ఎస్ఎస్ బాధ్యులు రమణాచారి, జిల్లా సంఘ చాలక్ నిరంజనాచారి, హన్మండ్ల శ్రీనివాస్‌రెడ్డి, స్వయంసేవకులు పాల్గొన్నారు.


కరీంనగర్‌లో నిర్వహించిన ఆర్ఎస్ఎస్ పథ సంచాలన్‌లో పాల్గొన్న స్వయం సేవకులు











విధిగా ఓటు నమోదు చేసుకోవాలి

సుభాష్‌నగర్, అక్టోబరు 11: ప్రతి గ్యాడ్యుయేట్ విధిగా ఓటు నమోదు చేసుకోవాలని టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అన్నారు. శుక్రవారం స్థానిక టీఎన్‌జీవో భవన్‌లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనేది ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తుందన్నారు. ఓటు నమోదు గురించి ప్రతి ఉద్యోగి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 2021 నవంబరు 6కు ముందు గ్రాడ్యుయేట్ పూర్తిచేసిన వారు ఓటు నమోదుకు అర్హులని అన్నారు. 2024, నవంబరు 6 వరకు ఓటు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి, రాము, మడిపల్లి కాళీచరణ్, ముప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఒంటె రవీందర్‌రెడ్డి, రాగి శ్రీనివాస్, గంగారపు రమేశ్, మల్క రాజేశ్వర్‌రావు, శంకర్, సర్దార్ హర్మీందర్ సింగ్, సుమంత్‌రావు, పోలు కిషన్, నాగరాజు, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

భగత్‌నగర్, అక్టోబరు 11: కొత్తపల్లి పట్టణ కేంద్రంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తపల్లి మున్సిపల్‌చైర్మన్ రుద్రరాజు బతుకమ్మ వేడుకల్లో భాగంగా పట్టణంలో అన్ని ఏర్పాట్లు చేశారు. మహిళలు బతుకమ్మలను అందంగా పేర్చి కూడళ్లలో బతుకమ్మపాటలు పాడుతూ బతుకమ్మలను సాగనంపారు. మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు పట్టణంలోని పలువీధుల్లో బతుకమ్మ కూడళ్లలో ఏర్పాట్లను పరిశీలించి మహిళలతో పాటుబతుకమ్మ ఆడారు. చెరువు వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా బారికేడ్లు నిర్మించి లైటింగ్ ఏర్పాట్లు చేశారు.

● నగరంలోని పలుప్రాంతాల్లో గురువారం రాత్రి బతుకమ్మవేడుకల్లో పాల్గొన్న మహిళలు కొత్తపల్లి చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఏర్పాట్లు చేపట్టారు.



కొత్తపల్లిలో బతుకమ్మ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు

కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులతో మంత్రి 'పొన్నం' భేటీ

● ఐక్యంగా ఉండాలని హితవు

● మేయర్‌పై చర్యకు సీపీని కలువాలని సూచన

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 11: నగర మేయర్, మాజీ మేయర్, డిప్యూటీ మేయర్ మధ్య పొడచూపిన విబేధాలు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ గత కొంత కాలంగా కార్పొరేషన్‌లో జరుగుతున్న అవినీతిపై ఆరోపణలు, తాజా రాజకీయ పరిణామాలపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులతో సమావేశమై నగరపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, నగరపాలక సంస్థలో జరుగుతున్న అవినీతిపై చర్చించి, వాటిపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించినట్లు సమాచారం. మేయర్, డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ ముగ్గురు బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే అయినప్పటికీ కార్పొరేషన్‌లో జరుగుతున్న అవినీతిపై విమర్శలు చేస్తుంటే ప్రతిపక్షంలో ఉండి ఎందుకు మాట్లాడటం లేదని, మీలో మీకు ఐక్యత లేదని, ఇప్పటికైనా కలిసికట్టుగా ఉంటూ కార్పొరేషన్‌లో పట్టుసాధించాలని సూచించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా 44వ డివిజన్ కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు మేయర్ సునీల్‌రావుపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారని, దీనిపై ఎస్సీఎస్టీ కమిషన్ కూడా విచారణకు కలెక్టర్, సీపీలకు ఆదేశించినందున పోలీసు కమిషనర్‌ను కలిసి మేయర్‌పై చర్య తీసుకోవాలని కోరమని మంత్రి సూచించినట్లు సమాచారం. దీనితో కాంగ్రెస్ కార్పొరేటర్లు మెండి శ్రీలత చంద్రశేఖర్, నేతికుంట యాదయ్య, చాడగొండ బుచ్చిరెడ్డి, సరిళ్ల ప్రసాద్, నాయకులు నడిపెల్లి అశోక్‌రావు, వైద్యుల అంజన్‌కుమార్, ఆకుల ప్రకాశ్, కాశెట్టి శ్రీనివాస్, ఆరీఫ్, కోడూరి రవీందర్‌గౌడ్, మల్లికార్జున రాజేందర్, పడిశెట్టి భూమయ్య, కట్ల సతీష్, ఆకుల నర్సయ్య, గంట శ్రీనివాస్, గడ్డం విలాస్‌రెడ్డి తదితరులు ఏసీపీ నరేందర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఏసీపీ దసరా పండుగ తర్వాత విచారణ జరిపి చర్య తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మెండి శ్రీలతచంద్రశేఖర్ తెలిపారు.

కాటన్ వస్త్ర పరిశ్రమకు పునర్జీవం పోయాలి

సిరిసిల్ల రూరల్, అక్టోబరు 12: సిరిసిల్లలో పేరొందిన కాటన్ వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం పునరుజ్జీవం పోయాలని కాటన్ వస్త్ర పరిశ్రమ, అనుబంధ సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిరిసిల్లలో గతంలో కాటన్ వస్త్ర పరిశ్రమకు మంచి డిమాండ్ ఉండేదని గత బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరుతో పాలిస్టర్‌ను ప్రోత్సహించడంతో కాటన్ వస్త్ర పరిశ్రమ కనుమరుగైపోయిందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల స్థానంలో మహిళలకు మంచి నాణ్యతగల చీరలను అందిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో పాటు వేములవాడకు యారన్‌డిపోను మంజూరు చేయడాన్ని హర్షనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నాణ్యతగల చీరల తయారీని కాటన్‌తో తయారు చేసేందుకు సిరిసిల్ల కాటన్ వస్త్ర పరిశ్రమలకు ఆర్డర్లు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సైజింగ్ ఓనర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌడ సురేష్, కార్యదర్శి గాజుల రవి, చేనేత వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షుడు తాటిపాముల దామోదర్, కార్యదర్శి గౌడ రాజు, సిరిసిల్ల యారన్ అసోసి యేసన్ అధ్యక్ష, కార్యదర్శులు పిస్క మధు, గెంట్యాల గోపి, కాటన్ మరమగ్గాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కట్టెకోల లక్ష్మీనారాయణ, కోడం అశోక్, డైయింగ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చిలుక రాజేశం, కోడం శ్రీనివాస్, డైయింగ్ అసాముల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కోడం ఆనంద్‌బాబు, గుజ్జె రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఓ ఆధ్వర్యంలో బహిరంగ సభ



మాట్లాడుతున్న సోహెబ్ అహ్మద్ ఖాన్

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 11: స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే మైదానంలో 'రేపటి తరం కోసం యువతను తీర్చిదిద్దడం' అనే అంశంపై బహిరంగ సభ నిర్వహించారు. అతిథులుగా జమాతే ఇస్లామీ హింద్ జాతీయ ఉపాధ్యక్షుడు మాలిక్ మోటాసిమ్‌ఖాన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎంకెఎం జాఫర్, ఎస్ఐఓ జాతీయ అధ్యక్షుడు రమీస్ ఇకె, రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ హఫీజ్, జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు సోహెబ్ అహ్మద్ ఖాన్‌లు మాట్లాడుతూ ప్రస్తుత సాంఘిక, రాజకీయ పరిస్థితుల్లో ముస్లిం యువతీ యువకులు, విద్యార్థులు మన ముందున్న సవాళ్లు, బాధ్యతలపై ఆలోచనతో వ్యవహరించాలని, సంఘ సేవా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. యువత అన్ని రంగాల్లో కీలకపాత్ర పోషించాలని అన్నారు. శాంతి, సామరస్యం, సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. వ్యాపార, వాణిజ్య రంగాల్లో కూడా అడుగులు వేయాలని అన్నారు.

దేశహితమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 11: దేశహితమే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) లక్ష్యమని వక్తలు అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్ధి, విజయదశమి ఉత్సవాలను పురస్కరించుకుని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం పథ సంచలన్ నిర్వహించారు. స్థానిక అంగడి బజారు నుంచి ప్రధాన వీధుల గుండా పథ సంచలన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు కొనసాగింది. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడారు. స్వయం సేవకులు దేశం కోసం అంకితభావంతో పని చేస్తున్నారని అన్నారు. సామాజిక కార్యక్రమాల్లో ముందుండి సేవలు అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హెల్ప్‌లైన్ సెంటర్ ప్రారంభం

ముస్తాబాద్, అక్టోబరు 11 : మండల కేంద్రంలోని పటేల్ మీసేవ సెంటర్‌లో హెల్ప్‌లైన్ సెంటర్‌ను పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ ఆధ్వర్యంలో మాజీ ఎఐఎం జిల్లా అధ్యక్షుడు ప్రముఖ వైద్యుడు డాక్టర్ చింతోజు శంకర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సెంటర్‌ను పట్టభద్రులు వినియోగించుకోవాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్, కదిరె స్వామి, పర్శరాములు, వడ్లకొండ చంద్రం, జనగామ శ్రావణ్, రాజు, తుమ్మ రాజేందర్, గజ్జెల రాజు పాల్గొన్నారు.

దసరా వేడుకలకు ఏర్పాట్లు

కరీంనగర్ రూరల్, అక్టోబరు 11: కరీంనగర్ మండలంలో శనివారం జరుగనున్న దసరా వేడుకల సందర్భంగా అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తి చేశారు. ఆయా గ్రామాల్లోని దేవాలయాలు, చావడీలు, ప్రధాన వీధులు, మైదానాల్లో జమ్మి, ఆయుధ పూజలు నిర్వహించనున్నారు. ఇందుకు గ్రామాల్లో మండల పరిషత్ అధికారులు, ఎంపీడీవో సంజీవరావు, ఎంపీఓ జగన్మోహన్‌రెడ్డి, తహశీల్దార్ సిహెచ్ రాజు, గ్రామాల కార్యదర్శుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. శనివారం జరిగే జమ్మిపూజలో గ్రామ పెద్దలు, ప్రజలు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. ఆలయాల సందర్శనతో పాటు పెద్దల నుంచి ఆశీస్సులు తీసుకోనున్నారు. బంధువులు, మిత్రులకు శుభాకాంక్షలు తెలుపనున్నారు. విందులు, వినోదాల్లో మునిగి తేలనున్నారు. నగునూరులోని దుర్గామాత దేవాలయంలో, లక్ష్మీనరసింహస్వామి దేవాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయగా అన్ని ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

బంగారు ఆభరణాల చోరీ

కరీంనగర్, అక్టోబరు 11: హైదరాబాద్ ఆర్టీసీ కాలనీకి చెందిన వేల్పుల మమత అనే మహిళ శుక్రవారం ధర్మారం నుంచి కరీంనగర్‌కు ఆటోలో వచ్చింది. కరీంనగర్ బస్టాండ్‌లో సికింద్రాబాద్ వెళ్లే బస్సు ఎక్కి చూసేసరికి ఆమె బ్యాగులో ఉన్న 60 గ్రాముల బంగారు ఆభరణాలు, మూడు వేల రూపాయల నగదు కనిపించలేదు. గుర్తు తెలియని వ్యక్తులకు తన బంగారు ఆభరణాలు, నగదు దొంగిలించారని కరీంనగర్ వన్ టౌన్ పోలీసులకు ఆమె ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మద్యపానంతో కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం

సుభాష్‌నగర్, అక్టోబరు 11: మద్యపానంతో కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎర్రా మల్లేశం అన్నారు. శుక్రవారం నగరంలోని అశోక్‌నగర్‌లోగల ప్రకృతి ఐఆర్‌సీఏ డీ-అడిక్షన్, రిహాబిటేషన్ సెంటర్‌లో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అసోసియేషన్ ఆధ్వర్యంలో 'మానసిక ఆరోగ్యంపై ఆల్కహాలు ప్రభావం' అనే అంశంపై ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యపానం సేవించడం వల్ల కుటుంబంలో కలహాలు వస్తాయన్నారు. తద్వారా ఇంటిలో, సమాజంలో అశాంతి కారణమవుతుందన్నారు. మద్యపానం సేవించడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్పన, మౌనిక, శోభ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అల్మాస్‌పూర్‌లో రేషన్ దుకాణం ప్రారంభం

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 11: ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్ గ్రామంలో రేషన్ దుకాణాన్ని ప్రజాప్రతినిధులతో కలిసి తహసీల్దార్ రామచంద్రం శుక్రవారం ప్రారంభించారు. ప్రతి నెల నియమిత సమయంలో రేషన్ సరుకులను ప్రజలకు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. తూకం తక్కువ లేకుండా సరి చూసుకుని లబ్ధిదారులకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం ఇటీవల బొప్పాపూర్ ఏఎంసీ చైర్‌పర్సన్, డైరెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన చైర్‌పర్సన్ సబేరాబేగంగౌస్, డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ సత్యనారాయణ, ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరాబేగంగౌస్, వైస్ చైర్మన్ రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య, మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, తాజా, మాజీ ఎంపీపీ రేణుక, డైరెక్టర్లు, నాయులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 11: ఎల్లారెడ్డిపేట మండలంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంతో పాటు గొల్లపల్లి, బొప్పాపూర్, నారాయణపూర్, దుమాల, అక్కపల్లి, సింగారం, తదితర గ్రామాల్లోని దేవీ సన్నిధుల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు మహిషాసురవర్ధినీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు మంగళహారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

మద్యం మత్తులో వాహనాలు నడపొద్దు

చందుర్తి, అక్టోబరు 11: మద్యం సేవించి రోడ్డు ప్రమాదాలకు గురికావద్దని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. చందుర్తి సర్కిల్ పరిధిలోని చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో దసరా పండుగను కుటుంబం సభ్యులతో ఇంటి వద్ద సంతోషంగా జరుపుకోవాలన్నారు. సర్కిల్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, మద్యం తాగి వాహనాలు నడపరాదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడపాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నందు పట్టుబడిన వాహనదారులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేస్తామన్నారు.

ఉద్యోగులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

● రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సుభాష్‌నగర్, అక్టోబరు 11: ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్, టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు, పెండింగ్ బిల్లులు, ఎంప్లాయీస్ హెల్త్ స్కీం గురించి మంత్రి వద్ద ప్రస్తావించారు. ఉద్యోగులంతా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. తమ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తసుకెళ్ళి సాను కూల నిర్ణయం వచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులు వేరు వేరు కాదని, అంతా ఒకే గొడుగుకిందకు వస్తా మని అన్నారు. ఉద్యోగులను తమ ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో నాయకుడు మడిపెల్లి కాళీచరణ్, ఒంటెల రవీందర్‌రెడ్డి, రాగి శ్రీనివాస్, ముప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి, సర్దార్ హర్మిందర్‌సింగ్, పోలు కిషన్, రాజేశ్వర్‌రావు, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామి తదితరులు పాల్గొన్నారు.


మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన టీఎన్‌జీవో నాయకులు

మరో రెండు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

సిరిసిల్ల అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ తర్వాత రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ, నియోజకవర్గంలో రెండు నూతనంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు, మరో మూడు పోలింగ్ కేంద్రాల్లో మార్పులు చోటు చేసుకున్నట్లు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో పోలింగ్ కేంద్రాల ఏర్పా టుపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సిరిసిల్ల, వేము లవాడ రెండు నియోజకవర్గాలు ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ తరువాత సిరిసిల్ల నియోజకవర్గంలో ఎలాంటి మార్పులూ లేవన్నారు. ఓటరు జాబితా రూపకల్పనపై రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టి సారించాలని, ఈ నెల 29న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేయనున్నామని తెలిపారు. కొత్త ఓటర్లు 29 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, డిసెంబరు 26 వరకు అభ్యంతరాలు పరిష్కరించి 2025 జనవరి 6న తుది ఓటరు జాబితా వెల్లడిస్తామని అన్నారు. ఈ సమావేశంలో వేములవాడ, సిరిసిల్ల ఆర్డీవోలు రాజేశ్వర్, రమేష్, వివిధ పార్టీల ప్రతినిధులు రమేష్, రేగుల కనకయ్య పాల్గొన్నారు.

'కష్టపడే కార్యకర్తలకు న్యాయం'

ముస్తాబాద్, అక్టోబరు 11: కాంగ్రెస్ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్‌రెడ్డి అన్నా రు. ముస్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తలారి రాణి నర్సయ్యతోపాటు వైస్ చైర్మన్ వెల్మల రాంరెడ్డి, డైరెక్టర్‌లు కుంబాల యాదగిరిరెడ్డి, బద్దిపడిగె ప్రతాపరెడ్డి, క్యారం రాజు, సుద్దాల రాజయ్య, నల్ల బుచ్చయ్య, రాగం కొమురయ్య, లకావ్ మున్నా, సార గొండ రాంరెడ్డి, కదిరె సత్తాగౌడ్, బొప్ప మారుపాక శంకర్, అనమేని సుధాకర్‌రావు శుక్రవారం బాధ్యత లు చేపట్టారు. రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని నూతన పాలకవర్గం పేర్కొంది. తమకు అవకాశాన్ని చ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డికి నూతన పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. రైతన్నల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

ఈ సందర్భంగా నూతన పాలక వర్గాన్ని మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షు డు గజ్జెల రాజు, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచుల ఫోరం కన్వీనర్ కిషన్‌రావు, అంజనే యరావు, కొండం రాజిరెడ్డి మిరియాల్‌కార్ శ్రీనివాస్, కొండం రాజిరెడ్డి, అరుట్ల మహేశ్‌రెడ్డి, యారటి కరుణాకర్, గాంత రాజు, కొండయ్య, సిద్దారెడ్డి అభినందించారు.

ప్రవాసి ప్రజావాణి మార్గదర్శకాల విడుదలపై హర్షం

జగిత్యాల అర్బన్, అక్టోబరు 11: హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో కొనసాగుతున్న ప్రవాసి ప్రజావాణి కార్య క్రమం మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీ నర్ మంద భీంరెడ్డి, గల్ఫ్ కార్మికుల రక్షణ సమితి అధ్య క్షుడు గుండేల్లి నరసింహులు, స్వచ్ఛంద సేవకులు శాంతి ప్రియ యాదవ్, బషీర్ అహ్మద్ ఒక ప్రకటనలో కృత జ్ఞతలు తెలిపారు.

గల్ఫ్, ఇతర దేశాల కార్మికులు ఎన్ఆర్ఐల కోసం ఏర్పాటు చేసిన ఈ ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కేంద్రంలో విదేశాల్లో ఉన్న బాధితుల పక్షా న వారి కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయవచ్చన్నారు. జీఏడీ ఎన్ఆర్ఐ విభాగం పరిధిలో గల్ఫ్ తదితర దేశాల నుంచి మృతదేహాలను ఇండియాకు తెప్పించడం, ఇతర దేశాల నుంచి వచ్చిన శవపేటికలను హైదరాబాద్ విమానాశ్ర యం నుంచి స్వగ్రామం వరకు ఉచితంగా తరలించడం, ఎన్ఆర్ఐ మహిళ పోలీస్ వివాదం పరిధిలో విదేశాల్లోని ఎన్ఆర్ఐ కుటుంబ వివరాల పరిష్కారం, ఏజెంట్ల మోసాలు పోలీస్ శాఖ పరిధిలో నకిలీ ఏజెంట్లు, చీటింగ్ కేసులు విదేశాలకు సంబంధించిన ఇతర సారూప్య సమ స్యలపై పోలీసులకు బదిలీ చేస్తారన్నారు. గల్ఫ్‌లో మృతి చెందిన ప్రవాసి భారతీయులకు తమ భాగస్వామి, పిల్లలు తల్లిదండ్రులు ఆయా జిల్లాల కలెక్టర్లకు దరఖా స్తులు చేసు కోవాలన్నారు. అలాగే గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రభుత్వం గురుకుల పాఠశాలలో అడ్మిషన్ల కోసం వచ్చిన దరఖా స్తును విద్యాశాఖకు బదిలీ చేస్తారని అన్నారు. పై మార్గ దర్శకాలను ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి శుక్రవారం విడుదల చేశారు.

మెడికల్ హబ్‌గా జగిత్యాల

- జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్.. నర్సింగ్ కళాశాల
- మాతా శిశు సంరక్షణ కేంద్రంలో పెరిగిన కాన్పులు
- టీ హబ్ ఏర్పాటుతో 51 రకాల ల్యాబ్ పరీక్షలు ఉచితం
- ఉచిత మోకాలి కీలు మార్పు శస్త్ర చికిత్సకు ఏర్పాట్లు
- జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి అప్‌గ్రేడ్

జగిత్యాల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారు హయాంలో కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా ఆవిర్భవించిన జగిత్యాల జిల్లా మెడికల్ హబ్‌గా మారుతోం ది. జిల్లా ఏర్పాటు తదుపరి వైద్య రంగంలో ఊహించని మార్పులొచ్చాయి. కార్పోరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభు త్వ వైద్యం అందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తూ ప్రతీ ఒక్కరికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందులో భాగంగా జగిత్యాల కేంద్రంగా వివిధ వైద్య సేవలను అంది స్తోంది. జగిత్యాలలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుతో జిల్లా కేంద్రంలో వైద్య రూపురేఖలు మారి పోయాయి. ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉండడంతో పాటు రోగులు ప్రైవేటు ఆసు పత్రులను వదిలి ప్రభుత్వ ఆసుపత్రుల బాటపట్టేలా పరిస్థి తి తయారయింది. దీంతో ప్రభుత్వ ఆసుపత్రులు రోగులతో కిటకిట లాడుతున్నాయి.

రూ. 400 కోట్లతో మెడికల్ కళాశాల భవనం..

జగిత్యాలకు నూతనంగా మంజూరు అయిన ప్రభుత్వ మెడికల్ కళాశాలకు పక్కా భవనం నిర్మాణానికి రూ. 400 కోట్లు మంజూరు అయ్యాయి. ఇటీవల సుమారు రూ. 50 లక్షలతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన భవనాల్లో ప్రభుత్వ మెడికల్ కళాశాల తరగతులను 2022 నవంబరు 15వ తేదిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. పట్ట ణంలోని ఎస్సారెస్పీ క్యాంపులో అందుబాటులో ఉన్న సుమారు 30 ఎకరాల్లో ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనం నిర్మించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. కళాశాలలో 150 సీట్లు మంజూరు అయ్యాయి. ప్రస్తుతం మూడో బ్యాచ్ విద్యార్థులు కళాశాలలో ప్రవేశం పొందుతున్నారు. మరి కొద్ది రోజుల్లో పూర్తి సీట్లను కౌన్సెలింగ్ ప్రక్రియ ద్వారా భర్తీ చేయనున్నారు. కళాశాలకు ప్రభుత్వం సుమారు 1,001 పోస్టులు మంజూరు చేసింది. ప్రస్తుతం 150 మంది విధులు నిర్వహిస్తున్నారు. కింది స్థాయి సిబ్బందిని తాత్కాలికంగా నియామకం చేశారు. బోధన సిబ్బంది పూర్తిస్థాయిలో నియామకం అయ్యారు. బాలికలకు, బాలురలకు వసతి గృహాలు, ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలకు పక్కాభవనం నిర్మాణ పనులు సైతం చురుకుగా జరుగుతున్నాయి.

వరంగా మారిన డయోగ్నస్టిక్ సెంటర్..

రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాలలోని ధరూర్ క్యాంపులో సుమారు మూడు కోట్ల రూపాయల నిధులతో 2022 మార్చి 6వ తేదీన తెలంగాణ డయోగ్నస్టిక్ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో 57 రకాల వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రస్తుతం 42 రకాల పరీ క్షలు చేస్తున్నారు. ప్రతీ నిత్యం 100 మంది 120 మంది వరకు శాంపిళ్ల సేకరిస్తున్నారు. జిల్లా పరిధి లోని 17 పీహెచ్‌సీలు, మూడు సామాజిక ఆసుపత్రులు, ఒక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రితో పాటు అదనంగా అదిలా బాద్ జిల్లా జన్నారం, నిజామాబాద్ జిల్లా చౌటుపల్లి, కమ్మ రిపల్లి పీహెచ్‌సీ కేంద్రాల పరిధిలోకి వస్తాయి. సుమారు 30 రూట్లలో ఐదు వాహనాలను కేటాయించారు. జిల్లాలో 689 కిలోమీటర్ల పరిదిలోని శాంపిళ్ల సేకరిస్తున్నారు. కేంద్రానికి శాంపిళ్ల రాగానే సుమారు రెండు, మూడు గంటల్లోగా ఇంటర్ నెట్ ద్వారా సంబంధిత రోగుల మొబైల్, మెయిల్‌కు సమాచారం అందిస్తున్నారు.

మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో పెరిగిన కాన్పులు..

పట్టణంలోని ఎస్సారెస్పీ క్యాంపులో మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశారు రూ. 17 కోట్ల నిధులు వెచ్చించి భవనం నిర్మాణం చేయడంతో పాటు అవసరమైన సదు పాయాలను సమకూర్చారు. ఆసుపత్రిలో 12 లేబర్ గదులు, న్యూ బర్న్ బేబీ కేర్ సెంటర్, పీడియాట్రిక్ ఐసీయూ వార్డులను ఏర్పాటు చేశారు. మెడికల్ కళాశాలకు అను బంధంగా 260 బెడ్లను ఏర్పాటు చేశారు. ప్రతీ నిత్యం అధిక సంఖ్యలో ప్రసవాలు జరుగుతున్నాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం సుమారు రూ. 30 లక్షల నిధులను వెచ్చించి ఇటీవల టార్గె టెడ్ ఇమేజింగ్ ఫర్ ఫ్యూటల్ ఎనామిలీస్ (టిఫా) స్కానింగ్ యంత్రాన్ని ఏర్పాటు చేసింది. కాగా సంబంధిత యంత్రం వినియోగించడానికి అవసరమైన నిపుణులైన వైద్య సిబ్బందిని అవసరమైనంత మేరకు నియమించాల్సి ఉంది.

జిల్లా ప్రధాన ఆసుపత్రి అప్‌గ్రేడేషన్..

పట్టణంలోని జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిని అప్‌గ్రేడేషన్ చేశారు. జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కళాశాల మంజూ రు కావడంతో ఇందుకు అనుబంధంగా ప్రభుత్వ ఆసుపత్రి సైతం మంజూరు అయింది. అప్పటివరకు జగిత్యాలలో వంద పడకలతో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రిలో మరో 260 పడకలు పెంచారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి అనుబందంగా మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నారు. ఇటీవల ప్రధాన ఆసుపత్రిలో స్కానింగ్ యంత్రాన్ని ప్రారంభించారు. పట్టణంలోని జగిత్యా ల రోడ్డు వైపు ప్రధాన రహదారి ప్రక్కన సొంత భవనంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్వహిస్తున్నారు. సుమారు ఆరు సంవత్సరాల క్రితం నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేశారు. ప్రతీ యేడాది 150 సీట్లు రాష్ట్ర స్థాయి కౌన్సెలింగ్ ప్రక్రియ ద్వారా భర్తీ చేస్తున్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థినులు ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో కోర్సులు పూర్తి చేసుకుంటున్నారు.

వైరాలజీ ల్యాబోరేటరీ సేవలు..

జిల్లా కేంద్రంలోని ఎస్సారెస్పీ క్యాంపులో జిల్లా వైరాలజీ ల్యాబోరెటరీని నిర్వహిస్తున్నారు. సుమారు రూ. 50 లక్షల నిధులతో వైరాలజీ ల్యాబోరెటరీ ఏర్పాటు చేశారు. ఇందులో వివిధ దీర్ఘ కాలిక రోగాలకు అవసరమైన ల్యాబ్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరి యా, కొవిడ్ తదితర రోగాలకు చెందిన వైద్య పరీక్షలను ఉచితంగా అందిస్తున్నారు. ప్రతీ నిత్యం వందల సంఖ్యలో రోగుల శాంపిళ్లను వివిధ ప్రాంతాల్లో గల ప్రభుత్వ ఆసుప త్రుల నుంచి సేకరించి పరీక్షలు నిర్వహించి రిపోర్టులను అందజేస్తున్నారు.

విస్తరిస్తున్న మరిన్ని సేవలు..

జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రా న్ని ఏర్పాటు చేశారు. ఆరు పడకలతో కేంద్రాన్ని నిర్వహిస్తు న్నారు. ప్రతీ నిత్యం 15 నుంచి 20 మందికి డయాలసిస్ సేవలను అందిస్తున్నారు. అదేవిధంగా ప్రధాన ఆసుపత్రిలో మోకాలి కీలు శస్త్రచికిత్సను ఉచితంగా నిర్వహించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. సుమారు కోటి రూపాయల నిధులతో ఎస్సారెస్పీ క్యాంపులో రేడియాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేశా రు. కాగా పట్టణంలో ఇదివరకే నాలుగు అర్బన్ హెల్త్ సెం టర్ల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారు. వీటితో పాటు నాలుగు బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారు.

రాయికల్, అక్టోబరు 11: రాయికల్ పట్టణ కేంద్రంలోని నవదుర్గ సేవాసమితి మార్కండేయనగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి శుక్రవారం మహిషాసురమర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి వడపప్పు, పులిహోర, పానకం వంటి ప్రసాదాలను సమర్పించారు. మండలంలోని వీరాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి వద్ద హోమం నిర్వహించారు. ఒడ్డెలింగాపూర్ గ్రామంలో నవదుర్గ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత వద్ద మహిళలతో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో పురోహితులు చెరుకు మహేశ్వ రశర్మ, యూత్ సభ్యులు బద్దం ప్రశాంత్, మేడి శివ, రమేష్, రాజు, మధు, సాయిరాజ్, సృజన్, విఘ్నేష్, తిరుమల్, తిరుపతి, మహేష్, వెంకటేష్, కిశోర్,

దుర్గామాతకు పూజలు

వెంకన్న, నాగరాజు, కిట్టు నరేష్, జలపతి తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల క్రైం: జగిత్యాల జిల్లా కేంద్రంలో దుర్గాదేవి శరన్నవారాత్రోత్సవాలు తొమ్మిదరోజు కొనసాగాయి. వివిధ ప్రాంతాల్లో ప్రతిష్టించిన అమ్మవారు భక్తు లకు మహిషాసుర మర్ధిని ఆలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కుటుంబ సభ్యులు, జగిత్యాల డీఎస్పీ రఘు చందర్, టౌన్, రూరల్ సీఐలు వేణు గోపాల్, కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి బోగ శ్రావణిలు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు ఉన్నారు.

కొడిమ్యాల: మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రతిష్ఠిం చిన దుర్గాదేవి శుక్రవారం మహిషాసురమర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో సామూహిక కుంకుమ పూజ, అంతకు ముందు అభిషేకం, అష్టోత్తర శతనామార్చన చేశారు. మండల కేంద్రంలో వందేమాతరం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద హోమం, కుంకుమపూజ నిర్వహించారు. కార్యక్రమంలో వందేమాతరం ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, హన్మాన్ సేవా సమితి సభ్యులు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

మండలంలోని పూడూర్‌లో దుర్గాదేవిని జగిత్యాల ప్రముఖ వైద్యులు శ్రీకాంత్‌రెడ్డి, రాజశేఖర్ దర్శించుకున్నారు.

మల్యాల: ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో దేవి నవరాత్రోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. మానాల, మల్యాల, ముత్యంపేట, తాటిపల్లి గ్రామాల్లోని దుర్గాదేవి మండపాల వద్దకు వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవికి పూజలు జరిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

జమ్మికుంట, అక్టోబరు 11: జమ్మికుంట పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో కాకతీయ విద్యా సంస్థల్లో 2008-2009తో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. 15ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వవిద్యార్థులు చిన్న నాటి జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. ముఖ్య అతిథులుగా కాకతీయ విద్యా సంస్థల ఛైర్మన్ ఆవిర్నేని సుధాకర్‌రావు, మున్సిపల్ ఛైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, పట్టణ సీఐ వరంగంటి రవికుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

జమ్మికుంట, అక్టోబరు 11: దళితబంధు రెండో విడుత లబ్ధిదారులకు వెంటనే నిధులు మంజూరు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేష్ అన్నారు. జమ్మికుంటలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు రెండో విడుతలో నిధులు మంజూరు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే దశల వారిగా నిరసన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాకేష్, రవి, కిరణ్, సందీప్, సదానందం, రవితేజ, ప్రేమ్‌సాగర్, అభిలాష్, రవికుమార్, రాజు, శ్రీకాంత్, సురేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అన్నదానం, కుంకుమ పూజలు

రామడుగు, అక్టోబరు 11: దుర్గాదేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో శుక్రవారం అన్నదానం, కుంకుమ పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహిం చారు. తోట కవిత కృష్ణ ఆధ్వర్యంలో ఐదు వందల మందికి అన్నదానం చేశారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



మల్లారెడ్డిపల్లిలో క్రీడాకారులకు దుస్తులను పంపిణీ చేస్తున్న స్థానికులు

వీణవంక, అక్టోబరు 11: వీణవంక మండలంలోని మాల్లారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం క్రీడాకారులకు దుస్తులను పంపిణీ చేశారు. ఉమ్మడి జిల్లా స్థాయి ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నమెంట్ నంది మేడారంలో జరుగుతున్న సందర్భంగా మల్లారెడ్డిపల్లి వాలీబాల్ క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమంలో రామకృష్ణ, రమేష్, మోహన్‌రావు, అజయ్‌గౌడ్, తిరుమలరావు, సంజీవరెడ్డి, శ్రీనివాస్, సంపత్‌గౌడ్, రమణ, ఆరిఫ్, తిరుపతిరావు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు ఆంక్షలు వద్దు

శ్రీరాంపూర్, అక్టోబరు 11: శబరి మలై అయ్యప్ప స్వామిని దర్శించుకు నేందుకు ఆలయ బోర్డు ఆంక్షలు విధించడం సరికాదని అఖిల భార తీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ (ఏబీఏపీ) జాతీయ ప్రధాన కార్యదర్శి బేతి తిరుమలరావు అన్నారు. అయ్యప్ప భక్తులు ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేసుకొని దర్శనానికి వస్తున్నారని తెలిపారు.

విజయ్‌కుమార్‌కు ఘన నివాళి

హుజూరాబాద్, అక్టోబరు 11: హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం సాయంకాల దినపత్రిక ఎడిటర్ భాగ్యనగర్ విజయ్‌కుమార్ వర్ధంతి సందర్భంగా మిత్ర బృందం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో రాజేంద్రప్ర సాద్, గాంధీ, ఈశ్వర్‌రెడ్డి, రత్నం, వెంకటరాజ్యం, జగన్నాథం, ప్రభాకర్, రాజేశ్వర్, భాస్కర్, సంపత్, విష్ణు, సాయి, కేశవులు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పది రూపాయల నాణాలు తీసుకోవాలి

చొప్పదండి, అక్టోబరు 11: పది రూపాయల నాణాలు చెల్లుబాటులో ఉన్నాయని. వాటిని ప్రజలు, వ్యాపారులు తీసుకోవాలని యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాము అన్నారు. చొప్పదండిలోని పలు దుకాణాలలో ఆయన శుక్రవారం వినియోగదారులకు వ్యాపారులకు నాణాలపై అవగాహన కల్పించారు.

బేడ బుడగ జంగాల హక్కుల సాధనకు కృషి

గన్నేరువరం, అక్టోబరు 11: బేడ బుడగ జంగాల హక్కుల సాధనకు కృషి చేస్తామని బేడ బుడగ జంగాల దండు జిల్లా ఇన్‌చార్జిగా టేకు అనిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బేడ బుడగ జంగాల హక్కుల దండు సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చింతల రాజలింగం మండల కేంద్రానికి చెందిన తనను జిల్లా ఇన్‌చార్జిగా ప్రకటించి నియామకపత్రాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. కులస్తులను అందరిని కలుపుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అందరూ సహకరించాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

రామడుగు, అక్టోబరు 11: మండలంలోని గోపాల్‌రావుపేటకు చెందిన కళ్లెం చిరంజీవి ఇటీవల ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకోగా గ్రామానికి చెందిన నోముల శ్రీనివాస్‌రెడ్డి ప్రతి నెల రూ. 3 వేలు కుటుంబానికి అందజేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మాజీ ఉప సర్పంచ్ ఎడవెల్లి మధుసూదన్‌రెడ్డి రూ. 2 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

అందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

గంభీరావుపేట, అక్టోబరు 11 : అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గంభీరావుపేట మండలం లింగన్నపేటలో వేద పండితుడు రాధకృష్ణశర్మ పంతులు నివాసంలో కొలువు దీరిన దుర్గామాతను శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హైందవ సంస్కృతి, మన సంప్రదాయం, మన పూజ విదానం వంటి కార్యక్రమాలతో భారత దేశం ఇతర దేశాలకు ముఖ ద్వారంగా మారిందన్నారు. ప్రధానంగా అమ్మవారికి చేసే ప్రత్యేక పూజలు, లోక కల్యాణం, లోక శాంతి కోసం పీఠాది పతులు చేసే యాగాలు ప్రపంచ దేశాలు గమనించి, మన దేశాన్ని అనుసరిస్తున్నాయని అన్నారు. చెడుపై మంచి విజయంగా దసరా పండగను జరుపుకుంటామని, చదువు నిమిత్తం, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార నిమిత్తం బతుకు దెరువు కోసం విదేశాలకు వెళ్లిన వారంత దసరా పండగకు దేశానికి వస్తారని, తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకునే దేశంలోనే దసరా గొప్ప పండగ అని చెప్పారు. శాంతియుత వాతవరణంలో అమ్మవారిని దర్శించుకుని దసరా పండగను ప్రజలు జరుపుకుంటారన్నారు. అమ్మవారి ఆశీర్వాదం అందరికి ఉండాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని అమ్మవారిని ప్రార్థించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మన రాష్ట్రం దేశంలోనే ప్రథమ బాగాన ఉండే విధంగా అమ్మవారి ఆశీస్సులు ప్రభుత్వానికి ఉండాలని వేడుకుంటున్నాన్నారు. స్థానంలో నిలిపేంద ఎకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ప్రజలకు దసరా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి, నాయకులు రాజనర్సింహారెడ్డి, అక్కపల్లి బాలయ్య, శ్రీనివాస్, గంగి స్వామి, గౌరి శంకర్, దమ్మ శ్రీనివాస్, బంగ్ల రాజు, లచ్చయ్య, జంగం రాజులు, భాస్కర్ తదితరులు ఉన్నారు.



ఆశీర్వాదం తీసుకుంటున్న ఆది శ్రీనివాస్

వేములవాడలో..

వేములవాడ కల్చరల్ : వేములవాడ పట్టణంలోని భగవంతరావునగర్, సుభాష్‌నగర్, శివసేనగర్, శాస్త్రినగర్, రామందిర్‌వీధిలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వెళ్లిన ఆది శ్రీనివాస్‌ను మండప నిర్వాహకులు సన్మానించారు.

వేములవాడ రూరల్: దేవి నవరాత్రోత్సవాల సందర్భంగా హన్మాజిపేట గ్రామంలో నవ దుర్గా సేవాసమితి, దుర్గా యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు అందజేసి సన్మానించారు.

చందుర్తిలో..

చందుర్తి : దసరా ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని లయన్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి సన్మానించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురవలని వేడుకున్నారు. మన దేశం సంస్కృతీ సంప్రదాయాలకు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, యూత్ సభ్యులు ఉన్నారు.

కోనరావుపేట: దుర్గా దేవి నవరాత్రుల సందర్భంగా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో రెడ్డి యూత్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో గ్రామంలోని చిన్నన్న, పెద్దన్న మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా నిర్మిస్తున్న మెట్లకు పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు జగన్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మామిడిపల్లి ప్రజాప్రతినిధులు లింగారెడ్డి, వెలిశాల శ్రీనివాస్, అర్చకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు

వర్షానికి నేలవాలిన వరి

తంగళ్లపల్లి, అక్టోబరు 11: తంగళ్లపల్లి మండల కేంద్రంలో వర్షానికి వరి పంట నేల వాలింది. గురువారం రాత్రి ఈదురు గాలులతో వర్షం కురిసింది. వర్షానికి బోడపట్ల అంజయ్య అనే రైతుకు చెందిన వరి పంట నేలకొరిగింది. కోతకు వచ్చిన సుమారు రెండు ఎకరాల వరి పంట వర్షంతో దెబ్బతిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతు కోరాడు.



పంటను చూపుతున్న రైతు

చిరుతపులి సంచారంతో రైతుల్లో ఆందోళన

ఇల్లంతకుంట, అక్టోబరు 11: మండలంలోని రామోజీపేట గ్రామసమీపంలో చిరుతపులి సంచరించిందనే సమాచారం రైతుల్లో ఆందోళన నెలకొంది. సోలార్‌ప్లాంటు సమీపంలోని వ్యవసాయ బావుల వద్ద శుక్రవారం చిరుతపులి సంచరించి, సమీపంలోని గుట్టల వైపు వెళ్లింది. చిరుతపులి సంచారాన్ని రైతు ఒకరు తన ఫోన్‌లో వీడియో తీసి సామాజిక మాధ్యమాలలో పెట్టాడు. అటవీశాఖ అధికారులు స్పందించి చిరుతపులిని బందించాలని రైతులు కోరుతున్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

కోనరావుపేట, అక్టోబరు 11: కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన పానుగోటి మనోహర్ రావు (45) శుక్రవారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం... కోనరావుపేట మండలం కొలనూరుకు చెందిన పానుగోటి మనోహర్ రావు ఇంట్లోని సంపు నుంచి నీళ్లను చిన్న మోటారు ద్వారా ట్యాంక్‌లోకి పంపిస్తున్నాడు. ఈ క్రమంలో విద్యుదాఘాతానికి గురై కింద పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. పండుగ పూట ఇంటి యజమాని మృతి చెందడంతో ఆ ఇంట విషాదం నెలకొంది. మనోహర్ రావుకు భార్య సుష్మ, కూతుళ్లు సిరి, సంజన ఉన్నారు.

నేతన్నల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సంజయ్‌కుమార్

సిరిసిల్ల టౌన్, అక్టోబరు 11 : సిరిసిల్ల నేతన్నల కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో సిరిసిల్ల నేతక కార్మికులకు 365 రోజులు పని కల్పిస్తామని, ప్రతీ కార్మికుడికి జత మరమగ్గాలు ఇస్తామన్నా కాంగ్రెస్ పార్టీ ఉన్న కార్మికులకు పని లేకుండా చేసి నేతన్నల చావులకు కారణం అవుతుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల కాలంలో దాదాపు 48 మంది నేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఈ ఆత్మహత్యలన్నీ పరోక్షంగా ప్రభుత్వ హత్యలేనని అన్నారు. ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాన్ని పోషించుకోలేక సిరిసిల్ల నేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్యలు చేసుకున్న నేతన్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, ఇందు కోసం ఒక్కో నేతన్న కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు కొక్కుల ప్రసాద్, రమేష్, ఏనుగుల లింగయ్య, కాసర్ల అరుణ్, గడ్డమిది హేమంత్ పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీవేంకటేశ్వరుడి కల్యాణం



లక్ష్మీవేంకటేశ్వరుని కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

సిరిసిల్ల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సిరిసిల్ల లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం వేద బ్రాహ్మణులు మంత్రోచ్చరణల మధ్య కన్నుల పండువగా సాగింది. పట్టణంలోని వేలాది మంది భక్తులు తరలివచ్చి కల్యాణాన్ని వీక్షించారు. స్వామివారి నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. రాత్రివేళ హంస వాహనంపై స్వామివారిని ఊరేగించారు.

అంతర్జాతీయ బాలికా దినోత్సవం



బాలికల దినోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

తంగళ్లపల్లి, అక్టోబరు 11: తంగళ్లపల్లి మండల కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా బాలికలు, మహి ళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ బోనాల రోజా, ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మలాదేవి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ధర్మపురి నుంచి హైదరాబాద్‌కు ఏసీ బస్సు



ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, అక్టోబరు 11: ధర్మపురి నుంచి హైదరాబాద్ మధ్య నడిచే ఏసీ బస్సును ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జెండా ఊపి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మపురి బస్‌స్టేషన్ వద్ద ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి రోజు రాత్రి 11-30 గంటల నుంచి ప్రయాణికుల సౌకర్యార్థం ఇక్కడి నుంచి హైదరాబాద్ వరకు ఈ బస్ వెళ్తుందని తెలిపారు. ఈ బస్సుతో ధర్మపురి క్షేత్రానికి వచ్చే భక్తులకు, ప్రయాణికులకు ఇబ్బందులు తొలగి ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. రాబోవు కాలంలో ధర్మపురికి బస్ డిపోను కూడా తీసుకరావడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ విషయం పైన కూడ సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా ఉన్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో జగిత్యాల బస్ డిపో మేనేజర్ సునీత, మండల తహసీల్దార్ కృష్ణచైతన్య, మున్సిపల్ కమీషనర్ బాలె గంగాధర్, టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కు రవీందర్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుంట సుధాకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, కటారి చంద్రశేఖర్‌రావు, తాటిపర్తి శైలేందర్‌రెడ్డి, సింహరాజు ప్రసాద్, సీపతి సత్యనారాయణ, సుముఖ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్ర

ఇల్లంతకుంట, అక్టోబరు 11: విజయవంతంగా పనిచేస్తున్న గురుకుల పాఠశాలలను నిర్వీర్యం చేసే కుట్రను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని బీఎస్పీ మండల అధ్యక్షుడు అమర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించిందని, పసంహరించుకోవలని డిమాండ్ చేశారు.

గత ప్రభుత్వం 40 వేల కోట్ల

బిల్లులు బకాయి పెట్టింది

- వచ్చే విద్యా సంవత్సరం నాటికి సమీకృత గురుకుల పాఠశాలలను ప్రారంభిస్తాం - మంత్రి పొన్నం ప్రభాకర్



తిమ్మాపూర్‌లో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్



భూమి పూజ చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

తిమ్మాపూర్, అక్టోబరు 11: గత బీఆర్ఎస్ ప్రభుత్వం 40 వేల కోట్ల బిల్లులు బకాయిలు పెట్టిందని, అందకే ఈ రోజు ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయని రాష్ట్ర బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని యాదవులపల్లిలో సమీకృత గురుకుల పాఠశాల సముదాయ భవనం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా, వైద్యం, వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేనాటిని ఇక్కడ అన్ని హంగులు, వసతులతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనాలను ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న 28 యంగ్ ఇండియా ఇంటిగ్రేడ్ గురుకుల పాఠశాలలకు ప్రభుత్వం ఐదు వేల కోట్లు కేటాయించిందన్నారు. కేసీఆర్ బిడ్డ కవితకు, బంధువు వినోద్‌కుమార్‌కు మాత్రం పదవి ఊడిపోయి ఆరు నెలలు గడవక ముందే పదవులిచ్చిన గత ప్రభుత్వం నిరుద్యోగులకు ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయిందని ప్రశ్నించారు. 1100 కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాలలను తీర్చి దిద్దామన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులు ఉండాలని అవసరం మేర డిప్యుటేషన్లు ఇవ్వలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. కొన్నిచోట్ల సాంకేతిక సమస్యలతో కొందరు రైతులకు రుణమాఫీ వర్తించలేదని తెలిపారు. రెండు లక్షలకు పైన రుణం తీసుకున్న రైతులు అదనపు మొత్తాన్ని చెల్లించిన అనంతరం రుణమాఫీ అవుతుందన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ రావడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషించారన్నారు. వచ్చే జూన్‌లో అకాడమిక్ ఇయర్ ప్రారంభించేలా ఈ ఇంటిగ్రేడెడ్ రెసిడెన్షియల్ స్కూల్ వేగంగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్ విజయ్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు శ్రీగిరి రంగారావు, ఎస్ఎల్ గౌడ్ పాల్గొన్నారు.

రెస్టారెంట్, స్వీట్‌షాపులపై ఫుడ్‌సేఫ్టీ అధికారుల దాడులు

- శుభ్రతలేని మాసం, ఆహారపదార్థాలు ధ్వంసం- యజమానులకు నోటీసులు, జరిమానా విధింపు



మైత్రీ రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న ఫుడ్‌సేఫ్టీ అధికారులు

కరీంనగర్ క్రైం, అక్టోబరు 11: కరీంనగర్‌లోని ఒక రెస్టారెంట్, ఒక స్వీట్ షాపులపై రాష్ట్ర ఫుడ్‌సేఫ్టీ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించి నిర్వాహకులకు నోటీసులు జారీ చేసి జరిమానా విధించారు. కరీంనగర్ తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ హెడ్ అసిస్టెంట్‌ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఫుడ్‌ఇన్‌స్పెక్టర్ రోహిత్‌రెడ్డి, పి స్వాతి, శిరీకలతో కూడిన బృందం కరీంనగర్‌లోని మైత్రి హోటల్‌లో తనఖీ నిర్వహించారు. ఫుడ్‌సేఫ్టీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... మైత్రి రెస్టారెంట్‌లో రిఫ్రిజిరేటర్‌లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం అహార పదార్థాలు ఉంచకపోవడం, ఫుడ్‌గ్రేడ్‌ని ప్లాస్టిక్ కవర్‌లలో మాంసపు ఉత్పత్తులను నిల్వచేసి హానికర ప్రమాదకరమైన రంగులను కలిపిన చికెన్ డ్రమ్‌స్టిక్స్, తుప్పు పట్టిన వంట పాత్రలను ఉపయోగించడం, ఫంగస్ బూజు పట్టిన కూరగాయలను గుర్తించడంతో హోటల్ యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటికప్పుడే రూ. 25 వేల విలువ కలిగిన 20 కేజీల మాసంపు ఉత్పత్తులను ధ్వంసం చేసి నోటీసులు జారీ చేశారు. అలాగే మిఠాయివాలా స్వీట్‌షాప్‌లో తనిఖీ చేయగా మోతాదు మించిన కృత్రిమ హానికరమైన రంగులను స్వీట్స్ తయారీకి ఉపయోగించడం కేక్స్, స్వీట్స్ తయారీలో గడువు ముగిసిన ముడి సరుకులు ఉపయోగంచడం, తయారీ తేదీ, గడువు ముగిసే తేదీ లేని బ్రెడ్ ప్యాకెట్స్, లేబుల్ డిఫెక్ట్ తయారీ తేదీ లేని బ్రెడ్ ప్యాకెట్స్, లేబుల్ డిఫెక్ట్ గుర్తించిన సుమారు 7వేల విలువ గల ఆహార పదార్థాలను ధ్వంసం చేశారు. అపరిశుభ్ర వాతావరణంలో అహారపదార్థాలను తయారు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న మిఠాయి షాపు యాజమా న్యంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎఫ్ఎస్ఎస్ఏ చట్టానికి సంబంధించిన నోటీసులు జారీ చేసి కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ హెడ్ వి జ్యోతిర్మయి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇక నుంచి తరుచుగా టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహిస్తుందని, కల్తీకి పాల్పడే వారు ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు ఉంటాయని జ్యోతిర్మయి తెలిపారు. వ్యాపారులు ఆహార పరిరక్షణ చట్టం మీద అవగాహన పెంచుకుని తగిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు సురక్షిత ఆహార పదార్థాలను అందించాలని హెచ్చరించారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఆఫీసర్స్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



బూజుపట్టిన ఆహారపదార్థాలను పారబోస్తున్న సిబ్బంది

ఆర్టీసీ బస్సు డ్రైవర్‌కు ఫిట్స్



డ్రైవర్‌ను బస్సులో నుంచి దింపుతున్న ప్రయాణికులు

భగత్‌నగర్, అక్టోబరు 11: కరీంనగర్ నుంచి ప్రయాణికులతో సిరిసిల్ల వెళ్తున్న ఆర్టీసీ అద్దె బస్సు నెం. టీఎస్23టి 4596 డ్రైవర్ నరేష్‌కు ఫిట్స్ రావడంతో బస్సులోని ప్రయాణికులు డ్రైవర్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించారు. కరీంనగర్ బస్‌స్టేషన్ నుంచి బయలుదేరిన బస్సు తెలంగాణ చౌక్ వరకు రాగానే డ్రైవర్ నరేష్‌కు ఫిట్స్ వచ్చాయి. వెంటనే బస్సును నిలిపివేయడంతో బస్సులోని ప్రయాణికులు, స్థానికులు అప్రమత్తమై డ్రైవర్‌ను బస్సు నుంచి కిందికి దించి ఆస్పత్రికి తరలించారు. ఆర్టీసీ అధికారులు అక్కడికి చేరుకుని ప్రయాణికులను వేరే బస్సులో సిరిసిల్లకు పంపించారు.

కొండగట్టు అంజన్న సేవలో హైకోర్టు జడ్జి



కొండగట్టులో న్యాయమూర్తిని ఆశీర్వదిస్తున్న అర్చకులు

మల్యాల, అక్టోబరు 11: హైకోర్టు జడ్జి కార్తీక్ శుక్రవారం కొండగట్టు ఆంజనేయ స్వామిని శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన న్యాయమూర్తికి ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అధికారులు శేషవస్త్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఏఈవో అంజయ్య, పర్యవేక్షకులు హరిహరనాథ్, ఆలయ స్థానాచార్యులు కపీంధర్, ప్రధానర్చకులు రామకృష్ణ, ఉపప్రధానర్చకులు చిరంజీవి, మారుతీ ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు

కన్నుల పండువగా తెప్పోత్సవం



రాజన్న ఆలయ ధర్మగుండంలో తెప్పోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

వేములవాడ కల్చరల్, అక్టోబరు 11: వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో అమ్మవారి తెప్పోత్సవం కన్నుల పండుగగా కొనసాగింది. వేములవాడ ధర్మగుండంలో శుక్రవారం ఆది దంపతులు పడవపైన సాఫీగా అమ్మవారు విహరిస్తుంటే భక్తులు చేసిన ఓం నమఃశివాయం నామస్మ రణతో ఆలయ ప్రాంగాణం మారుమోగింది. ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీదేవి నవరాత్రోత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు విశేషపూజలు అందుకున్న అమ్మవారు మంగళ వాయిద్యాల మధ్య హంస వాహనంపై అమ్మవారి తెప్పోత్సవం కనులవిందుగా కొనసాగింది. అమ్మవారి తెప్పోత్సవాన్ని చూసేందుకు ఆలయ ధర్మగుండం వద్దకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఏనుగు మనోహర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, రామతీర్థపు రాజు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధిధాత్రి రూపంలో అమ్మవారలు



స్వామి వారల పొన్నచెట్టు సేవల ఊరేగింపు నిర్వహిస్తున్న సిబ్బంది

ధర్మపురి, అక్టోబరు 11: ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీ నృసింహ స్వామి అనుబంధ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో దసరా(దేవి) నవరాత్రోత్సవాలు తొమ్మిదో రోజు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారలు ఎరుపు రంగు వస్త్రాలతో సిద్దిధాత్రి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. అంతకు ముందు ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ, వేదపారాయణదారు పాలెపు ప్రవీణ్ కుమార్‌శర్మ, సామవేద పండితులు భరత్‌శర్మ, అర్చకులు ద్యావళ్ల విశ్వనాథ శర్మ పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారలను దర్శనం చేసుకున్నారు. సాయంత్రం వేళలో వేంకటేశ్వర స్వామి వారల సేవలను గరుడ వాహనంపై ఊరేగించి రాత్రి వేళలో ఆలయానికి తీసుక వచ్చారు. నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో టీటీడీ కల్యాణ మండపంలో, తిమ్మాపూర్ సీతారామచంద్ర స్వామి ఆలయంలో, ఒజ్జల వీధిలో రుత్విక్కులు కాసర్ల వంశీకృష్ణ, జన్నంచి వంశీకృష్ణ, కళొజ్జల బాలకృష్ణశర్మ, ఒజ్జల వికాస్, విలాస్ అమ్మవారలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీటీడీ కల్యాణ మండపంలో శాస్త్రోక్తంగా మహా చండీహోమం, పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. టీటీడీ ధర్మశాల వద్ద దుర్గాదేవిని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు.

- వార్షిక క్షీరాభిషేకం ప్రారంభం

ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అనుబంధ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక మహా క్షీరాభిషేకం, లక్ష్మీ హవనం, సుదర్శన హోమం కార్యక్రమాలు శుక్రవారం వైభవంగా ప్రారం భమయ్యాయి. ఉదయం వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ మంత్రోచ్చరణల మధ్య ఆలయ ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, అర్చకులు నేరెళ్ల మోహనాచార్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారలను దర్శనం చేసుకున్నారు. ఏడాది పాటుగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారు. వార్షిక క్షీరాభిషేకం కోసం ఆలయానికి రూ 13,21,336 ఆదాయం లభించింది. ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి కుటుంబ సభ్యు లు లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్వామివారి శేష వస్త్రం కప్పి ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలు వాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, రుత్విక్కులు నంబి అరుణ్‌కుమార్, బొజ్జ రాజగోపాల్, పాలెపు సందీప్ శర్మ, ద్యావళ్ల సాయిశర్మ, బొజ్జ సంతోష్ కుమార్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



టీటీడీ కల్యాణ మండపంలో చండీహోమం నిర్వహిస్తున్న అర్చకులు



శ్రీవేంకటేశ్వర స్వామి వారలకు ప్రత్యేక పూజలు

వేములవాడలో..

వేములవాడ కల్చరల్, అక్టోబరు 11: వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం తొమ్మిదో రోజున అమ్మవారు సిద్దిదా అలంకారంలో భక్తులకు దర్శనిమిచ్చారు. ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమా శంకర్ నేతృత్వంలో స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి చతుషష్టి పూజలు నిర్వహించారు. నాగిరెడ్డి మండపంలో గాయత్రి జపం, చండి హోమం, గాయత్రి హవనాన్ని వేద మంత్రాల మధ్య చేపట్టారు. రాజరాజేశ్వరి దేవి అమ్మవారి వద్ద మహార్నవమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.



వేములవాడలో అలంకరించిన అమ్మవారు



ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని సన్మానిస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్



పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



శ్రీపురంలో మహిషాసురమర్దిని అలంకరణలో అమ్మవారు



మహాశక్తి ఆలయంలో అమ్మవారికి మహిషాసురమర్దిని అలంకారం



మహిషాసురుడి బొమ్మను దహనం చేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

జయ జయహే మహిషాసుర మర్ధిని...



మహాలక్ష్మి ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్



మహాలక్ష్మి ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీర్వచనం ఇస్తున్న అర్చకులు

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 11: శరన్నవరాత్రి ఉత్సవాల్లో మహర్నవమి సందర్భంగా తొమ్మిదో రోజు శుక్రవారం నగరంలోని పలు ఆలయాల్లో, మండపాల్లో పూజలు, అలంకారాలు, అన్నదానాలు, అర్చనలు, అభిషేకాలు, హవనాలు నిర్వహించారు. చైతన్యపురి మహాశక్తి ఆలయంలో సిద్ధిరాత్రి రూపంలో ఉన్న అమ్మవారికి పసుపు కుంకుమలతో మహిషాసుర మర్దనిగా విశేషాలంకారం చేశారు. అనంతరం నిర్వహించిన రుద్ర సహిత ఛండీ హోమంలో ఆలయ నిర్వాహకుడు, ఎంపి, కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్‌తో పాటు భవానీదీక్షాపరులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి దాండియా నృత్యం కొనసాగింది. బొమ్మకల్ రోడ్ యజ్ఞవరాహస్వామి ఆలయంలోని వసుధాలక్ష్మి, వరదుర్గా సమేత వాగ్వాదినీ మహాసరస్వతి అమ్మవారి ఆలయంలో చతుష్షష్టి పూజ, సామూహిక కుంకుమార్చన జరిగాయి. శ్రీపురంలో అమ్మవారికి మహిషాసుర మర్దని అలంకారం చేశారు. పాతబజార్ గౌరీశంకర, వావిలాలపల్లి హనుమత్ సహిత కనకదుర్గ, కమాన్‌రోడ్ రామేశ్వర, బొమ్మకల్ రోడ్ అంబాభవానీ ఆలయాల్లో పూజలు జరిగాయి.

● **మహాశక్తి ఆలయంలో మహిషాసుర సంహార లీల**

మహర్నవమి సందర్భంగా శుక్రవారం చైతన్యపురి మహాశక్తి దేవాలయంలో జరిగిన మహిషాసుర సంహార లీలను కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ ప్రారంభించారు. ఆయన రాష్ట్ర, జిల్లా ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



దగ్ధమౌతున్న మహిషాసుర ప్రతిమ



మహాశక్తి ఆలయంలో జరిగిన రుద్ర సహిత చండీ హోమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్



రుద్ర సహిత చండీ హోమంలో పాల్గొన్న భవానీ దీక్షాపరులు

మేయర్ సునీల్‌రావుపై విచారణ జరిపి చర్య తీసుకోండి

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 11: కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్‌రావుపై 44వ డివిజన్ కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్రశేఖర్ చేసిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి, చర్య తీసుకోవాలని కలెక్టర్, సీపీని ఆదేశిస్తూ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సెక్రెటరీ జీఎస్ పండా దాస్ ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్రశేఖర్ ఎస్సీ రిజర్వ్‌డ్ డివిజన్ 44 నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్‌కు నిధుల కేటాయించలేదని, ఎస్సీ, ఎస్టీ డివిజన్లకు 15శాతం నిధులు కూడా ఇవ్వకుండా వివక్ష చూపారని ఆమె ఫిర్యాదు చేశారని తెలిపారు. 2023లో డివిజన్‌లో వరదమురుగునీటి కాలువ నిర్మాణం కోసం 24 లక్షలు కేటాయించి టెండర్లు నిర్వహించగా మేయర్ వాటిని అడ్డుకున్నారని, దీనిపై ఆమె భర్త చంద్రశేఖర్ వెళ్లి మేయర్‌ను ప్రశ్నించగా ఎస్సీలకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తారా అంటూ అవహేళనగా మాట్లాడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు. వీటిపై కార్పొరేటర్ కరీంనగర్ వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ ఇచ్చిన పిటిషన్ మేరకు కేసు నమోదు చేశారు. ఈ ఫిర్యాదుపై 30రోజుల్లో విచారణ జరిపి చర్య తీసుకుని వాటి వివరాలను పంపించాలని ఆదేశిస్తూ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు.

కోరుట్ల సాయిబాబా ఆలయం ముస్తాబు

● రేపు 106వ పుణ్యతిథి వేడుకలు ● కొనసాగుతున్న ఏర్పాట్లు

కోరుట్ల, అక్టోబరు 11: పట్టణంలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో ఆదివారం నిర్వహించే 106వ పుణ్యతిథి వేడుకలకు ఆలయం ముస్తాబవుతోంది. ప్రతి సంవత్సరం ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించే వేడుకలకు వేలాది సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఈ సంవత్సరం లక్షకు పైగా భక్తులు హాజరుకానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొంటున్నారు. అక్టోబరు 13 తేదీన ఉదయం 106వ పుణ్యతిథి అన్నదాన మహాయజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. పుణ్యతిథి రోజున ఉదయం ఐదు గంటల నుంచి కాగడ హారతి, 5:30 గంటలకు ఆలయ సంకీర్తన, 6:30 గంటలకు అభిషేకం, 8:30 గంటలకు పతాకా రోహణ, గణపతిపూజ, 9:30 గంటలకు కలషాభిషేకం, 10:30 గంటలకు విశ్వకర్మ యజ్ఞము, 11 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు అన్నదానం నిర్వహించనున్నారు. భక్తుల సౌకర్యార్థం మంచినీటి ఏర్పాట్లను చేస్తు న్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతీఒక్కరికి బాబా దర్శనం కల్పించనున్నారు. భక్తులకు ప్రసాదం పులిహోర, లడ్డు తయారీలో సిబ్బంది నిమగ్నమై ఉన్నారు. దేవాలయ ప్రాంగణంలో ఉచిత వైద్యశిబిరం, పోలీసు బందోబస్తు నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వివిధ సేవా సంస్థల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించే విధంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

● ఏర్పాట్లను పరిశీలించిన జువ్వాడి

పట్టణంలో సాయిబాబ దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఏర్పాట్లను పరిశీలించారు. ఆదివారం జరిగే పుణ్యతిథి వేడుకల ఏర్పాట్లను జువ్వాడి కృష్ణారావు, దేవాలయ అభివృద్ధి కమిటి సభ్యులు పరిశీలించారు. పుణ్యతిథి వేడుకలలో నిర్వహించే కార్యక్రమాలను దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులను అడిగి తెలుసు కున్నారు. మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు.

ఆర్ఎస్ఎస్ పథ సంచాలన్



కరీంనగర్‌లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం పథ సంచాలన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వయం సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సన్న రకం ధాన్యంపై మిల్లర్ల అభ్యంతరాలు

● ఔట్ టర్న్ 67 నుంచి 58 శాతానికి తగ్గించాలి
● లేదంటే క్వింటాలుకు రూ.300 పరిహారం ఇవ్వాలి
● ప్రభుత్వం ముందుకు వివిధ రకాల డిమాండ్లు



(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

ఈ వానాకాలం సీజన్‌లో ప్రభుత్వ సూచన మేరకు ఎక్కువ మొత్తంలో రైతులు సన్న రకం వరి పంటనే సాగు చేస్తుండగా, తద్వారా వచ్చే పంటను సీఎంఆర్ కింద తీసుకునేందుకు రైస్ మిల్లర్లు పలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. సన్న రకం వరి ధాన్యం ఔట్ టర్న్ 67శాతం రాదని, 58 శాతం మాత్రమే వస్తుందని చెబుతున్నారు. 58శాతానికి తగ్గించాలని, లేకుంటే క్వింటాలు ధాన్యానికి 300 రూపాయల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి జిల్లాకు చెందిన రైస్ మిల్లర్ల సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ధాన్యం నిల్వల తరుగుదలపై 1శాతం డ్రైయేజ్ చార్జీలను చెల్లించాలని, రైస్‌మిల్లులో ధాన్యం నిల్వచేసినందుకు ప్రతి నెలా క్వింటాలు ధాన్యానికి 2.40 రూపాయల చొప్పున ప్రతి సీజన్‌కు రెండుసార్లు కస్టోడియన్ చార్జీలు ఇవ్వాలని, బియ్యం రవాణా, బ్లెండింగ్ చార్జీలు చెల్లించాలని కోరుతున్నారు. బియ్యాన్ని మర ఆడించేందుకు రా రైస్‌కు క్వింటాలుకు 10 రూపాయలు, బాయిల్డ్ రైస్‌కు 20 రూపాయల చొప్పున చెల్లించాలని 6 సంవత్సరాల మిల్లింగ్ చార్జీలను చెల్లించాలని కోరుతున్నారు. అలాగే తేమ శాతాన్ని 17గాకుండా 14 శాతానికి తగ్గించాలని, లేకుంటే ఔట్ టర్న్ రాదని చెబుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని, నాణ్యతను చూడకుండానే కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. డ్యామేజీ అయినవి, డిస్‌కలర్ ధాన్యం, ఇమ్మెచ్యూర్ అయిన ధాన్యం తీసుకోవడం వల్ల అధిక నూకలు వచ్చి ఔట్ టర్న్ రావడం లేదని చెబుతున్నారు. తమ సమస్యలను పరిష్కరించడంతో పాటు నాణ్యతను పాటిస్తేనే ధాన్యాన్ని సీఎంఆర్ కింద తీసుకుంటామని మిల్లర్లు చెబుతున్నారు.

జిల్లావ్యాప్తంగా 2,09,562 ఎకరాల్లో వరి..

ఈ సీజన్‌లో జిల్లావ్యాప్తంగా 2,09,562 ఎకరాల్లో రైతులు వరి సాగు చేయగా, ఇందులో దొడ్డు రకం వరి 36,676 ఎకరాల్లో సాగు చేయగా, సన్నరకం 1,72,879 ఎకరాల్లో సాగు చేశారు. అంటే 78.79 శాతం సన్న రకం పంటను సాగు చేశారు. గతంలో సన్న రకం వరి ధాన్యం సాగు 35 శాతానికి మించలేదు. ఈసారి రికార్డు స్థాయిలో సన్నాలను రైతులు పండిస్తున్నారు. ఎక్కువగా బీపీటీ, సాంబ మసూరి, జైశ్రీరాం, చిట్టి ముత్యాలు తదితర రకాల వరి ధాన్యాన్ని సాగు చేశారు. జిల్లావ్యాప్తంగా సాగు చేసిన వరి సాగు వల్ల 4,49,554 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని, ఇందులో దొడ్డు రకం 91,700 టన్నులు, సన్న రకం 3,97,615 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేశారు. సన్న రకం ధాన్యం దిగుబడిలో 10 శాతం తిండి అవసరాలకు పోను 3,57,853 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మొత్తం కేంద్రాలకు వస్తే మాత్రం క్వింటాలుకు 500 రూపాయల చొప్పున 178.92 కోట్ల రూపాయల బోనస్ భారం ప్రభుత్వంపై పడనున్నది. ఈ ఏడాదికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల ప్రకారం కామన్ రకం వరి ధాన్యం క్వింటాలుకు 2300 రూపాయలు కాగా, గ్రేడ్ ఏ రకం 2,320 రూపాయలు. అయితే సన్న రకం ధాన్యాన్ని ఏ గ్రేడ్ కింద తీసుకుంటారో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రైస్‌మిల్ వ్యాపారులు తమ డిమాండ్లన్నింటినీ మంత్రివర్గ ఉప సంఘం దృష్టికి తీసుకెళ్లారు. మంత్రివర్గ ఉపసంఘం నివేదికను రూపొందించిన తర్వాత సీఎంకు అందజేయనున్నారు. ఆయన తీసుకునే నిర్ణయంపై మిల్లర్లు ధాన్యం తీసుకుంటారా, లేదా అని తేలనున్నది.

బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

జూలపల్లి, అక్టోబర్ 11 : మండల కేంద్రానికి చెందిన దీకొండ మహేష్ అనే వ్యక్తి ఇటీవలా అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా అదే గ్రామా నికి చెందిన 2003-04 సంవత్సరం పదవ తరగతి బాల్యమిత్రులు కలిసి 40వేల రూపాయలను మృ తుని కుటుంబ సభ్యులకు అందించి ఆర్థిక సాయం అందించారు. రాబోయే రోజుల్లో మృతుని కుటుంబ సభ్యులకు, పిల్లల చదువులకు తాము అండగా ఉంటామని బరోసా కల్పించారు. కార్యక్ర మంలో కొప్పుల మహేష్, చుక్కస్వామి, మల్లెత్తు ల సంతోష్, బొమ్మనవేని సతీష్, అమరగాని శ్రీనివాస్, నిట్టు స్వామి, కొమ్మ సతీష్ ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఖాజా నజీమొద్దీన్

కళ్యాణ్‌నగర్, అక్టోబరు 11: కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోదావరిఖనికి చెందిన ఖాజా నజీమొద్దీ న్‌ను నియమిస్తున్నట్టు మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ అక్బర్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగానజీమొద్దీన్ మాట్లాడుతూ తన నియామకం కోసం కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పారిశుధ్య పనుల పరిశీలన

పెద్దపల్లి రూరల్, అక్టోబరు 11: మండలంలోని పలు గ్రామా ల్లో పారిశుధ్య పనులను శుక్రవారం ఎంపీడీవో ఘనుకోట శ్రీధర్ పరిశీలించారు. ఈసందర్భంగా సద్దుల బతుకమ్మ సందర్భంగా గ్రామాల్లోని వీధుల్లో ఎలాంటి చెత్తాచెదారం లేకుండా చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా వీధులన్నీ శుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి నిషాంత్‌రావు, సిబ్బంది ఉన్నారు.

దసరాను శాంతియుతంగా జరుపుకోవాలి

జూలపల్లి, అక్టోబరు 11. మండల ప్రజలు నేడు అన్ని గ్రామాల్లో నిర్వహించే దసరా పర్వదిన(జమ్మి)ఉత్సవ వేడుకలను శాంతియుతంగా జరుపుకుని తమ కుటుంబాలతో సంతోషంగా ఉండాలని జూలపల్లి ఎస్‌ఐ ఎన్ శ్రీధర్ మండల ప్రజలకు సూచించారు. గ్రామాల్లోని ప్రజలందరు పండుగ వేళా శాంతిబద్రతలకు విగాతం కలిగించకుండా అందరు దసరా వేడుకలు శుభసంతోషాలతో జరపుకోవాలని మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబరు 11: స్థానిక వెంకట్రావ్‌పల్లెకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజేందర్‌రెడ్డి కుటుంబాన్ని శుక్రవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు పరామర్శించారు. ఇటీవల విజేందర్‌రెడ్డి తల్లి మృతి చెందగా హనుమాన్‌నగర్‌లోని వారి వచ్చిన శ్రీధర్‌బాబు వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు. మంత్రి వెంట నాయకులు గుండేటి రాజేష్, మారెల్లి రాజిరెడ్డి, శంకర్‌నాయక్, సదానందం, జక్కుల దామోదర్‌రావు, దుర్గాప్రసాద్, చక్రపాణి, సారయ్య నాయక్ ఉన్నారు.

సెక్యూరిటీ గార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం

రామగిరి, అక్టోబరు 11: సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డు వేల్పుల సతీష్ తండ్రి ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబానికి తోటి సెక్యూరిటీ గార్డులు విరాళంగా సేకరించిన 12,200 రూపాయలను శుక్రవారం ఏరి యా సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్ చేతుల మీదుగా సెక్యూరిటీ గార్డు కుటుంబానికి అందజే శారు. ఈ కార్యక్రమంలో ఎస్అండ్‌పీసీ అధికారులు పుట్టపాక రాజయ్య, తోట రాజేశం, ఓదెన్న, నాయ కులు నూనే కొంరయ్య, సురేష్, రవీ, కలవేన సదా నందం, సెక్యూరిటీ గార్డులు విజయ్, శ్రీకాంత్, సాగ ర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కనుకులలో ఘనంగా లక్ష కుంకుమార్చన

సుల్తానాబాద్, అక్టోబరు 11: తిరుమల తిరుపతి దేవస్థానం వారి ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలంలోని కనుకుల గ్రామంలో దుర్గా మాత మండపం వద్ద లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. టీటీడీ ధర్మప్రచార పరిషత్ సుల్తానాబాద్ ప్రాంత ధర్మాచార్యులు మెంగని చంద్ర శేఖర్, అభయాంజనేయ స్వామి ఆలయ అర్చకులు కాందూరి వాసు ఆధ్య ర్యంలో కుంకుమార్చనలు జరిగాయి. ఇందులో పాల్గొన్న మహిళలకు టీటీడీ వారు అందించిన అమ్మవారి డాలర్ ప్రతిమను అందజేశారు. పూజా కార్య క్రమం అనంతరం అందరికీ తీర్థప్రసాదాలతో పాటు కుంకుమ, పులిహోర, రవ్వ ప్రసాదం తదితర పాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కనుకుల అభయాంజనేయ స్వామివారి ఆలయం వద్ద గత పదిహేను సంవత్సరాలుగా దుర్గాదేవి అమ్మవారిని ప్రతిష్ఠించి ప్రతీ ఏటా ఘనంగా పూజాదికార్యక్రమాలు నిర్వహిస్తున్న కనుకుల సహకార సంఘం ఉపాధ్యక్షులు కొమ్మిడి వెంకటరమణారెడ్డిని పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు మీస అర్జున్‌రావు, ముద్దసాని రామన్న తదితరులు పాల్గొన్నారు.

రామగుండంలో పర్యటించిన ఎన్టీపీసీ ఆర్ఈడీ



ఎన్టీపీసీలో పర్యటిస్తున్న ఆర్ఈడీ ప్రేం ప్రకాష్



ఆర్ఈడీ ప్రేం ప్రకాష్ దంపతులను సన్మానిస్తున్న రామగుండం ఈడీ

జ్యోతినగర్, అక్టోబరు 11: ఎన్టీపీసీ రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఆర్ఈడీ, దక్షిణ) ప్రేం ప్రకాష్ రామగుండం ఎన్టీపీసీ లో పర్యటించారు. దుర్గా నవరాత్రోత్సవాల సందర్భంగా గురువారం ఎన్టీపీసీకి వచ్చిన ఆర్ఈడీ రెండు రోజులపాటు ఎన్టీపీసీలో పర్యటించారు. గురువారం రాత్రి దుర్గామాత మంటపంలో పూజలు చేశా రు. శుక్రవారం ఆర్ఈడీ ప్రేం ప్రకాష్ రామగుండం ఎన్టీపీసీ, తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు(టిఎస్‌టిపిపి)లో వివిధ విభాగాలను పరిశీలించారు. అనంతరం సీఐఎస్ఎఫ్ సిబ్బందికి సంబంధించి నిర్మించిన బి టైపు క్వార్టర్లను ఆర్ఈ డీ ప్రారంభించారు. ఎన్టీపీసీ పీటీఎస్‌లోని కాకతీయ ఆడిటోరియంలో ఉద్యోగులు, అధికారులతో ఆర్ఈడీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఈడీ ప్రసంగిస్తూ రామగుండం ఎన్టీపీసీ ఉదోగుల కృషి ఫలితంగానే నాలుగు దశాబ్దాలుగా సమర్థవంతంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నదన్నారు. విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించి 40సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంద ర్భంగా ఆయన సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్ లో ఇదే స్ఫూర్తితో పనిచేసి ప్రాజెక్టును ముందుకు తీసుకు వెళ్లాలని కోరారు. ఆర్ఈడీ పర్యటనలో భాగంగా ఆయన గౌరవార్థం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. చివరి గా ఆర్ఈడీ ప్రేంప్రకాష్, మీనుబాత్రా దంపతులను రామ గుండం ఎన్టీపీసీ ఈడీ కేదార్ రంజన్ పాండు, చిన్మయిదాస్ లు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దక్షిణ రీజియన్ హెచ్ఆర్ ముఖ్య అధికారి ఎస్.ఎన్.పాణిగ్రాహి, రామగుండం, టీఎస్‌టీపీపీ ఈడీ కేదార్ రంజన్ పాండు, దక్షిణ దీపాంజలి మహిళా సంఘం అధ్యక్షురాలు మీనుబాత్రా, ప్రాజెక్టు జీఎంలు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎలిగేడు, లాలపల్లిలో కేంద్ర బృందం పర్యటన

ఎలిగేడు, అక్టోబర్ 11 : మారుమూల గ్రామా ల్లో వైద్య సిబ్బంది ప్రజారోగ్యం కోసం నిరంతరం పనిచేయాలని సెంట్రల్ టీం ఫర్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారులు శ్రీనివాస్, హరిదత్, లక్ష్మణ్‌లు సూచించారు. మండలంలోని లాలపల్లి, ఎలిగేడు గ్రామాల్లో వారు స్థానిక వైద్యసిబ్బందితో విస్తృతం గా పర్యటించారు. వర్షాకాలం సీజన్‌లో ప్రజారో గ్యం కోసం తీసుకున్న ముందస్తు చర్యలు, వారికి తోడ్పాటును అందించే వివరాలను వారు గ్రామ స్థులను అడిగితెలుసుకున్నారు. ప్రతి స్వచ్ఛ శుక్ర వారం డ్రై డే, ఫ్రైడే రోజుల్లో ప్రజలను ఏ రకంగా వ్యాధుల నివారణ తదితర అంశాలపై కూడా అధికారులను ప్రశ్నించారు. దోమల పెరుగుదల, పెరుగుతే తగ్గించడం ఎలా, నిలువనీరు లేకుండా గ్రామాలలో చేసే పనితీరును వివరించాలని అధి కారులు కోరారు. రెండు గ్రామాల్లో పర్యటించిన అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర బృందంతో పీహెచ్‌సీ వైద్యులు నిస్సిక్రి స్థాన, కమ్యూనిటీ హెల్త్‌సూపర్‌వైజర్ లక్ష్మణ్, ఏఎన్ఎం దేవేంద్ర, శంకర్, ఆశా విజయ, పంచాయతీ కార్యదర్శులు అంజలి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎలిగేడులో పర్యటిస్తున్న కేంద్ర హెల్త్ బృందం

'ఉజ్వల సింగరేణి'పై అవగాహన సదస్సు

రామగిరి, అక్టోబరు 11: సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని సెంటినరీకాలనీ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం ఉజ్వల సింగరేణి అవగాహన సదస్సును చేపట్టారు. ఈ సందర్భంగా సింగరేణి భవిష్యత్ ఉత్పత్తి ప్రణాళికలపై డివిజన్ పరిధిలోని ఓసీపీ-1,2, సిహెచ్‌పీ ఉద్యోగులకు అవగాహన సదస్సును నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటుగా సింగరేణి ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యాన్నిస్తోందన్నారు. అనంతరం అధికారులు, కార్మికులతో సంహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు, ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

జగిత్యాల క్రైం, అక్టోబరు 11: జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ రమణ నివా సంలో శుక్రవారం సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్సీ రమణ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గట్టు సతీష్, రమణ, మల్లారెడ్డి, నిరంజన్ పాల్గొన్నారు.

అధికారుల తీరుపై పాలకవర్గం నిరసన

మల్లాపూర్, అక్టోబరు, 11: మండలంలోని సిర్పూర్ సొసైటీ చైర్మన్ అంజిరెడ్డితోపాటు పాలకవర్గ సభ్యులు శుక్రవారం సహకార సంఘ అధికారుల తీరును నిరసిస్తూ చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన చేపట్టారు. గత సీఈవో సొసైటీకి చేసిన ఆస్తులను అటాచ్ చేయగా వాటిని విక్రయిం చినప్పటికీ ఆ రైతుల పేరున రిజిస్ట్రేషన్ కావడం లేదని అధికారులు వెంటనే జోక్యం చేసుకొని సొసైటీ అభివృద్ధికి సహకరించానలి చైర్మన్ అంజిరెడ్డి పేర్కొన్నారు.

శ్రీరాంసాగర్‌కు కొనసాగిన వరద



జగిత్యాల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు రావడం శుక్రవారం కొనసాగింది. ప్రస్తుతం ఎస్సారెస్పీలోకి 13,674 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటి నిల్వ 80.5 సామర్థ్యానికి ప్రస్తుతం 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గత యేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాగా మిషన్ భగీరథ, సాగు నీటి కాలువలు, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 13,674 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఇందులో కాకతీయ కాలువకు 6,800 క్యూసెక్కులు, వరద కాలువకు 4,083 క్యూసెక్కులు, ఎస్కేప్ గేట్ల ద్వారా దిగువకు 1,200 క్యూసెక్కులు, లక్ష్మీ కాలువకు 150 క్యూసెక్కులు, సరస్వతీ కాలువకు 500 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు విడుదల అవుతుండగా 709 క్యూసెక్కుల నీరు ఆవిరి అవుతోంది.

యువత క్రీడల్లో రాణించాలి

రాయికల్ ఎస్సై సుధీర్ రావు



విజేతలకు బహుమతి అందజేస్తున్న ఎస్సై

రాయికల్, అక్టోబరు 11: యువత క్రీడల్లో రాణించాలని రాయికల్ ఎస్సై సుధీర్ రావు సూచించారు. మండలంలోని భూపతిపూర్ గ్రామంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సై మాట్లాడుతూ యువత, విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. మత్తుపదార్థాలు, గంజాయి, డ్రగ్స్ జోలికి వెళ్లకూడదని అన్నారు. ఈ పోటీల్లో ఎస్ఆర్ నైట్ రైడర్స్ జట్టు విజేతగా నిలిచింది. డ్రీమ్ ఛాంపియన్స్ ద్వితీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై రవీందర్, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రావు, గుర్రం మహేందర్‌గౌడ్, సోమ రమేష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి, మామిడాల నాగరాజు, కటుకం మధుసూదన్, ఆర్గనైజర్స్ రవీష్‌రెడ్డి, సత్య, దివాకర్, జితేందర్, రాము, జయంత్, కామని హరీష్ పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఎస్సారెస్పీ క్యాంపు

● కోట్ల విలువైన భూమి ఆక్రమణ
● శిథిలావస్థలో 16 క్వార్టర్లు
● పట్టించుకోని అధికారులు

ఓదెల, అక్టోబరు 11 : మండల కేంద్రంలో 54 ఏళ్ల క్రితం నిర్మించిన ఎస్సారెస్పీ సబ్ డివిజన్ క్యాంపు నిరుపయోగంగా మారింది. 1972లో 16 గదులతో సబ్ డివిజన్ క్యాంపులను నిర్మించి మొక్కలతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. అప్పట్లో కొలనూర్, ఓదెల క్యాంపుల్లో ఏఈలు, డీఈలు, లష్కర్లు నివాసం ఏర్పరుచుకొని ఓదెల మండల సరిహద్దుల వరకు ఉన్న డీ-86 కాల్వను పర్యవేక్షించేవారు. తర్వాత కాలంలో ఇక్కడి నుంచి విడతలవారీగా ఉద్యోగులు తమ ఇళ్ల నుంచే విధులకు హాజరు కావడం, అలాగే నిర్మించిన క్యాంపులను ఎత్తివేయడంతో క్వార్టర్లలో ఎవరూ నివాసం ఉండకుండా పోయారు. దీంతో లక్షలాది రూపాయల నిధులతో నిర్మించిన క్యాంపు గదులు ఖాళీగా మిగిలిపోయాయి.

అనంతరం 1983లో అప్పటి టీడీపీ అధికారంలోకి వచ్చి ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా పాలన పగ్గాలు చేపట్టారు. అలాగే 1984లో రాష్ట్రవ్యాప్తంగా మండలాలు ఏర్పాటు చేయడంతో ఓదెలలో ప్రభుత్వ కార్యాలయాలకు భవనాల కొరత ఉండటం వల్ల నాలుగు ఎస్సారెస్పీ క్యాంపు క్వార్టర్లను వివిధ శాఖలకు కేటాయించారు. మళ్లీ అనివార్య కారణాల వల్ల క్యాంపు క్వార్టర్లను ఖాళీ చేసి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఉన్న భవనంలో ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. దీంతో ఎస్సారెస్పీ క్వార్టర్లన్నీ ఖాళీగా మిగిలిపోయాయి. వాటిని ఎవరూ పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. అనంతరం రూ.40 లక్షలతో క్వార్టర్లను మరమ్మతు చేసి మళ్లీ వినియోగంలోకి తెచ్చి ఉద్యోగులకు కేటాయించారు. అయినా కూడా ఎవరూ ఇందులో నివాసం ఉండకపోవడంతో ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో క్వార్టర్లన్నీ విష సర్పాలు, తేళ్లకు నిలయంగా మారాయి.

● విలువైన రెండు ఎకరాల భూమి ఆక్రమణ

ప్రధాన రహదారి పక్కనున్న 6.30 ఎకరాల ఎస్సారెస్పీ భూమిలో రెండెకరాల భూమి చుట్టుపక్కల ఆక్రమణకు గురయ్యాయి. 6.30 ఎకరాల్లో మొక్కలు నాటి క్యాంపు గదులను నిర్మించినప్పటికీ, సంబంధిత అధికారులు భూములను సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయలేదు. ఐదు నెలల క్రితం ఒక అధికారితో పాటు సిబ్బంది కలిసి అనధికారికంగా ఆ భూమిని కొలత నిర్వహించగా 3.30 ఎకరాల వరకు వచ్చింది. ఒక ఉన్నతాధికారి ఈ భూమి కొలతపై ఆరా తీయగా ఒక ఎకరం ప్రభుత్వ కార్యాలయాలకు పోను, దాదాపు రెండెకరాల భూమి ఆక్రమణకు గురైనట్లు తాత్కాలిక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది.





ఓదెలలో వృథాగా ఉన్న ఎస్సారెస్పీ సబ్ డివిజన్ క్యాంప్, శిథిలమైన గదులు

దీంతో పూర్తిస్థాయిలో అధికారికంగా సర్వే నిర్వహించేందుకు ఉన్నతాధికారులు యోచిస్తున్నట్లు తెలిసింది. రైల్వే స్టేషన్ నుంచి భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం వైపు వెళ్లే ప్రధాన రహదారి ఇరు పక్కల ఉన్న వ్యవసాయ భూములకు ఎకరానికి రూ.80లక్షల నుంచి కోటి రూపాయల వరకు ధర పలుకుతోంది. వ్యవసాయ భూమికి అంత రేటు ఉంటే నివాసాలున్న ఖరీదైన ఎస్ఆర్ఎస్పీ భూముల ధర అంచనా వేస్తే రూ. రెండు కోట్ల విలువగల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయని అంచనా. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి భూములను సర్వే చేయించి కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వృథాగా ఉన్న ప్రభుత్వ భూమిని కోర్టుకు కేటాయించాలి..

- ముంజాల మధు, ఓదెల



మండల కేంద్రంలో వృథాగా ఉన్న ఎస్సారెస్పీ భూమిని కోర్టుకు కేటాయించాలి. ప్రభుత్వ భూ ములు ఆక్రమణకు గురై భూముల కొరత ఏర్ప డుతోంది. దీంతో విలువైన ప్రభుత్వ కార్యాలయా లను నిర్మించడం లేదు. ప్రస్తుతం ఓదెల మండ లానికి కోర్టు మంజూరైనందున దానికి సక్రమంగా భూమి లేక ఇన్నాళ్లుగా కోర్టు ఏర్పాటులో జాప్యం జరుగుతోంది. వెంటనే అధికారులు స్పందించి కోర్టు స్థలానికి ఈ భూమిని కేటాయిస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

దేవర 2లో రణ్‌బీర్, రణ్‌వీర్?



ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవర' చిత్రం ఇటీవలే విడుదలై పాన్ ఇండియా స్థాయిలో ఘన విజయం అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి కొనసాగింపుగా రాబోతున్న 'దేవర 2' చిత్రం గురించి పలు ఆసక్తికర విషయాలను కొరటాల శివ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'దేవర' చిత్రంలో విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్, కథానాయికగా జాన్వీకపూర్ నటించారు. వీరితో పాటు రెండో భాగంలో మరికొందరు బాలీవుడ్ తారలు భాగమవనున్నారని ఆయన చెప్పారు. 'దేవర 2'లో కొన్ని అతిథి పాత్రలు ఉన్నాయి. అవి కథలో చాలా కీలకంగా ఉంటాయి. రణ్‌వీర్‌సింగ్, రణ్‌బీర్‌కపూర్ లాంటి బాలీవుడ్ స్టార్స్ ఆ పాత్రల్లో నటిస్తే బాగుంటుందని నాకు అనిపిస్తోంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. జరుగుతుందో లేదో తెలియదు కాబట్టి ఇప్పుడే దీని గురించి నేను ఎక్కువ మాట్లాడ కూడదు. కొంతమంది తెలుగు, తమిళ హీరోలు అయినా ఆ పాత్రలు పోషిస్తే బావుంటుంది. వారి పేర్లు చెబితే ఇప్పటి నుంచే ఊహాగానాలు మొదలవుతాయి కాబట్టి చెప్పడం లేదు. త్వరలోనే వివరాలు ప్రకటిస్తాం' అన్నారు.



వశిష్ట దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సెట్స్‌లో సందడి నెలకొంది. శుక్రవారం వెంకటేశ్, దర్శకుడు అనిల్ రావిపూడి ఈ మూవీ సెట్స్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవితో కలసి వెంకటేశ్, అనిల్ రావిపూడి, మీనాక్షీ చౌదరి, ఐశ్వర్య రాజేశ్ దిగిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.

రాజకీయాల్లోకి సాయాజీ షిండే



వెండితెరపై విలన్, కమెడియన్ పాత్రల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మరాఠా నటుడు సాయాజీషిండే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. శుక్రవారం ఆయన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ)లో చేరారు. అజిత్‌పవార్ స్వయంగా కండువా కప్పి సాయాజీ షిండేను పార్టీలోకి ఆహ్వానించారు. అజిత్‌పవార్ పనితీరు నచ్చి ఎన్సీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు షిండే తెలిపారు. త్వరలో మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్సీపీ తరపున ప్రచారం చేయడంతో పాటు సాయాజీ షిండే ఎమ్మెల్యేగా బరిలో నిలవనున్నారని సమాచారం.

రేసర్‌గా నిఖిల్



సుధీర్ వర్మ దర్శకత్వంలో నిఖిల్ సిద్ధార్థ్, రుక్మిణీ వసంత్ జంటగా నటిస్తున్న చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ నిర్మిస్తున్నారు. శుక్రవారం ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో నిఖిల్ రిషి అనే పాత్రలో రేసర్‌గా కనిపించనున్నారు. నవంబర్ 8న సినిమా విడుదల కానుంది. హర్ష చెముడు, దివ్యాంశ కౌశిక్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎడిటర్: నవీన్ నూలి, సినిమాటోగ్రఫీ: రిచర్డ్ ప్రసాద్.

మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నా



బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్‌ను కథానాయిక రష్మిక మందన్న పొగడ్తలతో ముంచెత్తారు. శుక్రవారం అలియా నటించిన 'జిగ్రా' చిత్రం విడుదలైంది. ప్రత్యేక ప్రదర్శనకు రష్మిక హాజరయ్యారు. ఈ నేపథ్యంలో అలియా కథల ఎంపిక అద్భుతంగా ఉందని ఇన్‌స్టాగ్రామ్‌లో రష్మిక మెచ్చుకున్నారు. 'అలియా నువ్వు మాకు దొరకడం ఓ వరం. నటిగా నీలోని ప్రతిభను మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నాను. విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నందుకు ధన్యవాదాలు. ఇలానే మరెన్నో గొప్ప చిత్రాల్లో ప్రేక్షకులను అలరించాలి' అని ఆకాంక్షించారు.

గొప్ప చిత్రాల్లో ఒకటిగా నిలుస్తుంది



మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్య దేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. మీనాక్షీ చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. ఈ నెల 31 సినిమా విడుదలవుతోంది. శుక్రవారం ఈ చిత్ర దర్శకుడు, నిర్మాత మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ "త్వరలోనే సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నాం. సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. ఈ మధ్య కాలంలో తెరకెక్కిన గొప్ప చిత్రాలలో ఇది ఒకటిగా నిలుస్తుంది. విజయంపై పూర్తి ధీమాతో ఉన్నాం" అని చెప్పారు. "ఇది 1980-90ల కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనలను ఆధారంగా చేసుకుని రాసుకున్న కల్పిత కథ. ఇప్పటిదాకా నేను తీసిన సినిమాల్లో ఇది ప్రత్యేక చిత్రంగా నిలుస్తుంది. సినిమా సాంకేతికంగా ఉన్నతంగా ఉంటుంది" అని దర్శకుడు వెంకీ అట్లూరి చెప్పారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd.,Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 620/A, Housing Board Area,Near Manair Hanuman Temple, Karimnagar 505 001, Telangana. Editor: K. Srinivas, Phone No:9985411279, RNI No: APTEL/2003/09742, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.



people MEDIA FACTORY
CHITRALAYAM
DONEPUDI CHAKRAPANI
PRESENTS
మన కుటుంబం మొత్తం 'విశ్వం'
చిత్రం చూస్తూ కడుపుబ్బా నవ్వుతూ సంతోషంగా
"దసరా" పండగ చేసుకుందాం
ALL INDIA RELEASE BY
SRI TIRUMALA TIRUPATI VENKATESWARA FILMS
MACHO STAR GOPICHAND IN
విశ్వం
A SREENU VAITLA FILM
T G VISHWA PRASAD VENU DONEPUDI
VIVEK KUCHIBHOTLA KONDAL JINNA KRITHI PRASAD K.V. GUHAN
CHAITAN BHARADWAJ GOPI MOHAN BHANU - NANDU PRAVEEN VARMA AMAR REDDY KUDUMULA KIRAN KUMAR MANNE
RAVI VERMA KOLLI SUJITH KUMAR ADITYA CHEMBOLU KONGARAPI RAMBABU VAMSI SHEKAR
TIPS TELUGU